RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 344 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 06, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ప్రజలకు సిఎం కెసిఆర్ బుద్ధపూర్ణిమ శుభాకాంక్షలు



హైదరాబాద్,మే5(ప్రజా మంటలు): బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధుని ఆశయాలకు కార్యరూపమిస్తూ ప్రభుత్వం ఘన నివాళులర్పిస్తోంది అని పేర్కొన్నారు. బుద్ధుని బోధనలు, కార్యాచరణను కేసీఆర్ స్మరించుకున్నారు. గౌతమ బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు. తెలంగాణ గడ్డ మీద బౌద్ధం పరిఢవిల్లడం మనందరికీ గర్వకారణం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసిన బుద్ధవనం ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోంది. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా పాలన కొనసాగిస్తున్నామని కేసీఆర్ తెలిపారు.

## జడ్జీలకు పదోన్నతులు

- గుజరాత్ జడ్జి సహా 68మందికి పదోన్నతులు
- రాహుల్ కేసులో తీర్పు చెప్పిన జడ్జికి చోటు
- పదోన్నతులపై సుప్రీంలో పిటిషన్ దాఖలు



న్యూఢిల్లీ,మే5(ప్రజా మంటలు) : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన గుజరాత్ జడ్జీతో సహా 68 మందికి పదోన్నతి కల్పించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను 8న విచారించనుంది. రాహుల్ గాంధీని పరువునష్టం కేసులో దోషిగా నిర్ధారించిన గుజరాత్ న్యాయమూర్తి హరీష్ హస్ముఖ్ భాయ్ వర్మ సహా 68 మంది జ్యుడిషియల్ అధికారులకు పదోన్నతి కల్పించడాన్ని సవాలు చేస్తూ పిటిషనర్లు పిల్ దాఖలు చేశారు. ఈ 68 మంది న్యాయమూర్తులు 65శాతం కోటా విధానం ఆధారంగా పదోన్నతి పొందారు. ఈ పదోన్నతిని సీనియర్ సివిల్ జడ్జి కేడర్‌కు చెందిన ఇద్దరు మిగతా... 2లో

## చేరికల పేరుతో కెసిఆర్ డ్రామాలు

- సిఎంఓలో మహారాష్ట్ర వ్యక్తికి ఉద్యోగం
- బిఆర్ఎస్‌లో చేరిన శరత్ మర్కట్‌కు కొలువు
- చేరికల పేరుతో డ్రామాలు ఆడుతున్న కెసిఆర్
- మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్



హైదరాబాద్,మే5(ప్రజా మంటలు) : మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని సీఎంఓలో ఉద్యోగం కట్టబెట్టారని, అతడిని ఇక్కడ ఎలా నియమిస్తారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహారాష్ట్రకు చెందిన శరత్ మర్కట్‌ను ఇటీవల బీఆర్ఎస్ లో చేర్పించుకున్న కేసీఆర్.. సీఎం కార్యాలయంలో ప్రైవేట్ సెక్రటరీగా నియమించారని ఆరోపించారు. అతడికి నెలకు లక్షా యాభైవేల జీతం మిగతా... 2లో



## హుస్నాబాద్ అంతా గులాబీమయం

గౌరవెల్లి ప్రాజెక్టుతో హుస్నాబాద్ నియోజకవర్గం సస్యశ్యామలం

హుస్నాబాద్ అభివృద్ధికి మరో 25 కోట్ల రూపాయలు మంజూరు

వచ్చే ఎన్నికల్లో సతీష్ కుమార్ ను 1 లక్ష మెజారిటీతో గెలిపించాలి

ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

సీఎం కేసీఆర్‌కు హుస్నాబాద్ నియోజకవర్గం 'లక్ష్మి నియోజకవర్గం'

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ ఏప్రిల్ 05 (ప్రజామంటలు): మంత్రి కేటీఆర్ హుస్నాబాద్ కు విచ్చేసిన సందర్భంగా హుస్నాబాద్ పట్టణం మొత్తం గులాబీమయం అయింది. హుస్నాబాద్ మొత్తం జన సందోహం నెలకొంది. మహిళలు, పురుషులు, వృద్ధులు, యువత భారీ సంఖ్యలో హుస్నాబాద్ లో కేటీఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. పురపాలక మరియు ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ మరియు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హుస్నాబాద్ లో పర్యటించి మొదటగా 1 కోటి రూపాయలతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని, 2 కోట్ల 25 లక్షలతో నిర్మించిన గవర్నమెంట్ మిగతా... 2లో

హనుమంతుని గుడి లేని ఊరు లేదు..

## కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు

- అపర భగీరథుడు సీఎం కేసీఆర్ - హుస్నాబాద్ కల్వవల్లి గౌరవెల్లి ప్రాజెక్టు
- రూ.27 కోట్ల 51 లక్షల విలువైన పనులను ప్రారంభించి శంకుస్థాపన
- మరో రూ. 25 కోట్ల నిధులను హుస్నాబాద్ నియోజకవర్గానికి కేటాయింపు
- సతీష్ అన్న చేసిన అభివృద్ధి పనులను చెప్పుకుంటు పోతే ఒక గంట సేపైన సరిపోదు
- కాంగ్రెస్, బీజేపీ ని తప్పకుండా ప్రజలు బండకేసి కొడతారు
- మోడీ వలన లాభపడ్డ ఏకైక వ్యక్తి అధాని మాత్రమే
- మంత్రి కేటీఆర్





హుస్నాబాద్ 05,(ప్రజా మంటలు బ్యూరో): సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం పర్యటించారు. పట్టణంలో రూ.27 కోట్ల 51 లక్షల విలువైన అభివృద్ధి పనులను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో గ్రౌండ్ లో బిఆర్ఎస్ పార్టీ ఆశీర్వాద బహిరంగ సభలో పాల్గొని మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హనుమంతుడి గుడి లేని ఊరు లేదు ..కేసీఆర్ సంక్షేమ పథకం ఇల్లు లేదని అన్నారు.రైతులు, వారి సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ కూడా భారత్ రైతు సమితికి అండగా నిలుస్తుందని, రైతులు పండించే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. నానబెట్టి రంగు మారిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు విధించకుండా రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారని, ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. బీఆర్ఎస్ రైతుల పార్టీ రైతుల ప్రయోజనాలను కాపాడితే దేశం అభివృద్ధి చెందుతుంది.బీజేపీ ప్రభుత్వం కాకుండా, కార్పొరేట్ దిగ్గజాలకు ప్రయోజనం చేకూర్చేందుకు రూ.12 లక్షల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసింది. ప్రత్యర్థి పార్టీల రాజకీయ జిమ్మిక్కులకు లొంగిపోవద్దు అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలో భాగంగా ఎల్లమ్మచెరువు చెరువు, పల్లె దవాఖాన సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి డబులు బెడ్రూమ్ లబ్ధిదారులకు యాజమాన్య ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డబులు బెడ్రూమ్ లబ్ధిదారులైన ఎం అనిత తన భర్తను కోల్పోయిందని, మానసిక వికలాంగుడైన బాలుడితో సహా తన ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారని అన్నారు. తన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల గురించి ఆరా తీస్తే, తనకు డబులు బెడ్రూమ్ ఇల్లు మంజూరయ్యిందని, తన కుమార్తెను గురుకుల పాఠశాలలో చేర్పించారు, తన కుమారుడికి రూ. 3000 నెలవారీ పింఛను, తన కుమార్తె వివాహం చేసేందుకు ముఖ్యమంత్రి కళ్యాణలక్ష్మి కార్యక్రమం కింద రూ.1.16 లక్షలు అందజేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పుడు దీన్నే సంక్షేమం, అభివృద్ధి అంటారని రామారావు అన్నారు. మిగతా... 2లో

## వేగంగా సిట్ దర్యాప్తు..

- టిఎస్ పేపర్ లీకేజీ కేసు
- మరో ఇద్దరిని అరెస్ట్ చేసిన సిట్




హైదరాబాద్,మే5(ప్రజా మంటలు) : రాష్ట్ర వ్యాప్తంగా సంచ లనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో మరో ఇద్దరిని పోలీసుల అరెస్ట్ చేశారు. భగవంత్ కుమార్, అతని తమ్ముడు రవికుమార్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తన తమ్ముడు రవికుమార్ కోసం డాక్యా నుంచి ఏఈ పేపర్‌ను భగవంత్ కుమార్ కొనుగోలు చేశాడు. ఏఈ పేపర్‌ను ఇచ్చేందుకు డాక్యా నాయక్ రూ.2 లక్షలకు బేరం పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. డాక్యా నాయక్ బ్యాంక్ లావాదేవీలను సిట్ అధికారులు పరిశీలించగా.. భగవంత్ నుంచి రూ.1.75 లక్షలు డిపాజిట్ అయినట్లు గుర్తించారు. భగవంత్‌రావును అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారించగా.. తన తమ్ముడు రవికుమార్ కోసం పేపర్ కొన్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో భగవంత్‌కుమార్, రవికుమార్ ఇద్దరినీ సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో నిందితుల సంఖ్య 22కు చేరుకుంది. మరోవైపు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్ అధికారుల దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంలో నిందితులకు రూ.33.4 లక్షలు అందినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. కొందరు నగదు తీసుకోగా మరికొందరు బ్యాంకు మిగతా... 2లో



## పాలమూరులో ఐటి టవర్ కేంద్రం

- నేడు ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్,మే5(ప్రజా మంటలు) : ఒక్క హైదరాబాద్‌కే ఐటీని పరిమితం చేయకుండా ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, నిజామబాద్,ఖమ్మం, సిద్దిపేట,


## హరితహారానికి అంకురార్పణ ఇక్కడే

- హరిత తెలంగాణ లక్ష్యంగా అడుగులు
- అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో మెగా నర్సరీ ప్రారంభించిన హరీష్ రావు



సిద్దిపేట,మే5(ప్రజా మంటలు) : నాటి ఎమ్మెల్యేగా.. నేటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేసి.. నేటి హరిత నిధి ఏర్పాటుకు వేదికగా ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. హరిత హారంతో మొక్కల పెంపకానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఇందుకు అనుగుణంగా అటవీ అధికారులు కృషి చేయాలన్నారు. శుక్రవారం సిద్దిపేట శివారు తేజోవనం అర్బన్ ఫారెస్ట్ పార్క్ మర్పడగలో సెంట్రల్- మెగా నర్సరీ, ఆ తర్వాత సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ హరిత నిధి నర్సరీ, అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ క్వార్టర్స్-3ని మంత్రి ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎవెన్యూ ప్లాంటేషన్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రూ.50లక్షల మొక్కల సామర్థ్యంతో సెంట్రల్ నర్సరీ ఏర్పాటు, మూడేళ్ల పేరిట రూ.5.85కోట్ల నిధి కేటాయించినట్లు పేర్కొ న్నారు. సిద్దిపేట జిల్లాలోని మిగతా... 2లో

## ప్రజానాడి




ఎన్‌సిపి చీఫ్‌గా శరద్ పవార్

## ఉండాల్సిందే..

- శరద్ పవార్ రాజీనామాను తిరస్కరించిన ప్యానెల్
- పవార్ కొనసాగాలంటూ ఏకగ్రీవ తీర్మానం

ముంబయి,మే5(ప్రజా మంటలు) : శరద్‌పవార్ రాజీనామాను నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ప్యానెల్ తిరస్కరించింది. పార్టీ కార్యకర్తల ఆత్మాహుతి ప్రయత్నంతో మిగతా... 2లో





పార్టీ కార్యాలయ ప్రారంభంలో

## ఎలా పాల్గొంటారు..?

- పోచారం, గుత్తాలకు బండి సంజయ్ ప్రశ్న

హైదరాబాద్,మే5(ప్రజా మంటలు) : రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న స్పీకర్, మండలి ఛైర్మన్‌లు రాజకీయ పార్టీ కార్యాక్రమాల్లో ఎలా పాల్గొంటారని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మిగతా... 2లో

## కెటిఆర్‌ను విచారించాల్సిందే

- పేపర్ లీకేజీ కెటిఆర్ వైఫల్యం
- ఐటిశృాక వైఫల్యం దాచడానికే సిట్ విచారణ
- కెటిఆర్‌పై పోలీస్ కేసు నమోదు చేసిన షర్మిల



హైదరాబాద్,మే5(ప్రజా మంటలు) : ఐటిశాఖ వైఫల్యం వల్లనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ అయ్యిందని, ఇందుకు మంత్రి కెటిఆర్ బాధ్యత ఉందని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆరోపించారు.

మంత్రి కేటీఆర్‌తో పాటు ఆయన మంత్రిత్వ శాఖపై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో వైఎస్ షర్మిల కేసు పెట్టారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకుపై పూర్తి బాధ్యత కేటీఆర్‌దేనన్నారు. లక్షల మంది విద్యార్థుల జీవితాలు కేటీఆర్‌కి చిన్న విషయంగా కనిపిస్తున్నాయన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ పై కేటీఆర్‌ని విచారించాలన్నారు. కేసీఆర్ హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగ దీక్షలు చేస్తే మంత్రులు అవమానించారన్నారు. అయినా దీక్షలు చేశామన్నారు. విద్యార్థుల కోసం కొట్లాడుతుంటే ఆడబిడ్డ అని చూడకుండా తనను కూడా జైల్లో పెట్టారన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ సైట్ దర్యాప్తుపై నమ్మకం లేదన్నారు. పేపర్ లీకులతో విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీలో అంత ఈజీగా పేపర్ లీక్ ఎలా చేశారన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ పూర్తిగా ఐటీ డిపాటంమెంట్ వైఫల్యం. మిగతా... 2లో

# జూన్‌లో అమరవీరుల స్మారకం ప్రారంభం

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వేముల

**హైదరాబాద్,మే5(ప్రజా మంటలు) :** ఈ ఏడాది జూన్ నెలలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రారంభోత్సవం కానుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు హుస్సేన్ సాగర్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణ పనులను నిర్మాణం చేపట్టారని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అరుదైన స్టెయిన్ స్టీల్‌తో అన్ని రకాల అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, సకల హంగులతో స్మారకాన్ని నిర్మించామని తెలిపారు. ప్రపంచంలోనే అరుదైన స్టెయిన్ లెస్ స్టీల్‌తో నిర్మించిన అతిపెద్ద కట్టడం ఇదేనని వివరించారు. ఈ నిర్మాణం పూర్తి అయి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రపంచమే అబ్బురపడి చూస్తుందన్నారు. స్మారక ప్రాంగణానికి ఎవరు వచ్చినా అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకునే విధంగా ఈ నిర్మాణంలో ఏర్పాట్లు ఉండబోతున్నాయని తెలిపారు.



శుక్రవారం మంత్రి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రధాన ద్వారం, ల్యాండ్ స్కేప్ ఏరియా, పార్కింగ్ ఏరియా, తెలంగాణ తల్లి విగ్రహం, ఫౌంటైన్ ఏరియా, గ్రానైట్ ఎ÷-లోరింగ్, ఫోటో గ్యాలరీ, ఆడియో, విజువల్ రూం, లిఫ్టులు, ఎస్కలేటర్, కన్వెన్షన్ సెంటర్, పై అంతస్థులో రెస్టారెంట్, నిరంతరం జ్వలించే జ్యోతి ఆకృతి ఇలా అన్ని రకాల పనులను మంత్రి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆదేశానుసారం అధికారులకు, నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు ప్రతిబింబించేలా.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన ఈ ఇది పూర్తిగా యావత్ తెలంగాణ ప్రజల హృదయాలను హత్తుకునే కట్టడమని, ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేయాలని అధికారులను, వర్క్ ఏజెన్సీని మంత్రి కోరారు. ల్యాండ్ స్కేప్ ఏరియాలో పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆహ్లాదకర మైన రంగురంగుల పూల మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణ ఫినిషింగ్ పనుల్లో వేగం పెంచాలని, పర్ట్ చార్ట్ ప్రకారం పనులు పూర్తి చేసి కేసీఆర్ విధించిన నిర్ణీత గడువులోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా మ్యాన్ పవర్ పెంచాలని సూచించారు. మంత్రి వెంట ఆర్ అండ్ బీ అధికారులు, కేపీసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఆర్కిటెక్ట్, తదితరులు ఉన్నారు

## పార్టీ కార్యాలయ ప్రారంభంలో

# ఎలా పాల్గొంటారు..?

**మొదటిపేజీ తరువాయి..**

స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు పాల్గొనడంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగ పదవిలో ఉంటూ ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ఓపెనింగ్ కు వెళ్లడం సిగ్గు చేటని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వ్యక్తులు, ఏ పార్టీకి అనుకూలంగా వ్యతిరేకంగానూ వ్యవహరించకూడద న్నారు. పెద్దన్న పాత్ర పోషించి రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సిన స్పీకర్, మండలి ఛైర్మన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఖర్చు పెడుతున్న ప్రతీ పైసా కేసీఆర్ ఇచ్చినవేన న్నారు. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుంటే కేసీఆర్ మహారాష్ట్రలో ప్రచారం చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ ఇండియాలో ఎన్నికలు వస్తే పాకిస్తాన్ లో ప్రచారం చేస్తారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఎక్కడికెళ్లిన చేసేదేం లేదన్నారు. 4న ఢిల్లీలోని వసంత్ విహార్ లో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ సెంట్రల్ ఆఫీసును కేసీఆర్ ప్రారంభిం చారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌సిపి చీఫ్‌గా శరద్ పవార్ ఉండాల్సిందే..

**మొదటిపేజీ తరువాయి..**

పాటు తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో .. శుక్రవారం ఉదయం పార్టీ అగ్ర నేతలు ముంబయిలో సమావేశ మయ్యారు. పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా శరద్ పవార్ కొనసాగా లంటూ కమిటీ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు ఎన్‌సిపి నేత ప్రపుల్ పటేల్ పేర్కొన్నారు. ఎన్‌సిపి నేతలు నేడు శరద్ పవార్‌తో సమావేశమై పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాలని కోరుతూ ప్యానెల్ తీర్మానాన్ని తెలియ జేస్తారని పటేల్ తెలిపారు. రెండు రోజుల క్రితం శరద్ పవార్ ఎన్‌సిపి చీఫ్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# వేగంగా సిట్ దర్యాప్తు..

**మొదటిపేజీ తరువాయి..**

ఖాతాల్లో జమ చేయించుకున్నట్టు అధికా రులు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రవీణ్ కుమార్‌కు రూ.16 లక్షలు అందినట్టు సిట్ గుర్తించింది. ప్రవీణ్ కుమార్ ద్వారా రేణుక రాథోడ్ పది లక్షలకు ఏఈ ప్రశ్నాపత్రం అందుకున్నారు. ఏఈ ప్రశ్నాపత్రాన్ని రేణుక భర్త డాక్యా, రాజేశ్వర్లు కలిసి మరో ఐదుగురికి విక్రయించినట్టు దర్యాప్తులో బయట పడింది. ఈ పేపర్‌ను విక్రయించడం ద్వారా రాజేశ్వర్, డాక్యాలకు రూ.27.4 లక్షలు వచ్చినట్టు సిట్ అధికారులు తేల్చారు. ఇందులో నుంచి రూ.10 లక్షలు ప్రవీణ్ కుమార్‌కు ఇవ్వగా... రాజేశ్వర్, డాక్యాలకు రూ.17.4 లక్షలు వచ్చాయి. మరోవైపు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రశ్నాపత్రాన్ని ఖమ్మంకు చెందిన దంపతులకు రూ.6 లక్షలకు ప్రవీణ్ విక్రయించాడు. డీఏఓ పేపర్ అమ్మగా వచ్చిన ఆరు లక్షల సొమ్మును ప్రవీణ్ బ్యాంకులో దాచగా.. ఆ సొమ్మును సిట్ అధికారులు స్తంభింపజేశారు. ప్రశ్నాపత్రాలు అమ్మగా వచ్చిన డబ్బుతో రాజేశ్వర్ ప్రభుత్వ కాంట్రాక్టు పనులు చేశాడు. మరోవైపు గ్రూప్ అండ్ ప్రశ్నాపత్రాన్ని ప్రవీణ్, రాజశేఖర్ ఉచితంగానే ఇచ్చినట్టు సిట్ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.

# జడ్జీలకు పదోన్నతులు

**మొదటిపేజీ తరువాయి..**

జ్యుడీషియల్ అధికారులు రవికుమార్ మెహతా, సచిన్ ప్రతాప్రయ మెహతా సవాలు చేశారు.మార్చి 10న గుజరాత్ హైకోర్టు జారీ చేసిన పదోన్నతుల జాబితాను రద్దు చేయాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు.జ్యుడీషియల్ అధికారుల నియామకానికి గుజరాత్ హైకోర్టు మెరిట్, సీనియారిటీ కొత్త జాబితాను విడుదల చేయాలని కూడా పిటిషనర్లు డిమాండ్ చేశారు. న్యాయమూర్తి హరీష్ హస్ముఖ్ భాయ్ వర్మను సూరత్ జిల్లా సెషన్స్ కోర్టులో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌గా నియమించారు.43 ఏళ్ల జస్టిస్ వర్మకు న్యాయాధికారిగా 10 సంవత్సరాల అనుభవం ఉంది. అతను వడోదర నివాసి. జస్టిస్ వర్మ మహారాజా సాయాజీ రావు విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం అభ్యసించారు.ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన తర్వాత జ్యుడీషియల్ సర్వీస్ పరీక్షకు హాజరై 2008వ సంవత్సరంలో జ్యుడీషియల్ ఆఫీసర్‌గా నియమితుల య్యారు. గుజరాత్ హైకోర్టు ఆదేశాల మేరకు సీజేఎం హరీష్ హస్ముఖ్ భాయ్ వర్మ రాహుల్ వ్యాజ్యాన్ని ప్రాధాన్యతపై విచారించి ఈ తీర్పును ఇచ్చారు.

## చేరికల పేరుతో

# కెసిఆర్ డ్రామాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఇచ్చి ప్రైవేట్ సెక్రటరీగా పెట్టుకున్నారని వెల్లడించారు.దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం దాచిపెట్టిందన్నారు. ఈ జీవో పబ్లిక్ డొమైన్‌లో ఎక్కడా లేదని చెప్పారు. పరాయి వ్యక్తులను ఇక్కడికి తీసుకొచ్చి పార్టీ కోసం ప్రజల సొమ్మును వినియో గిస్తుందని విమర్శించారు. తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్లయినా ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ మహారాష్ట్రకు చెందిన వాళ్లకు జాబులిస్తుందని ధ్వజమెత్తారు రేవంత్. జీవోలను పబ్లిక్ డొమైన్ లో పెట్టాలని హైకోర్టు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహారాష్ట్రకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారనేది ఓ నాటకమని విమర్శించారు. కిరాయి మనుషులను రప్పించి రోజుకో వేషం వేయించి పార్టీలో చేర్పించుకుంటున్నారని అన్నారు. పగటి వేషగాళ్లను రప్పించి బీఆర్ఎస్ లో భారీగా చేరుతున్నారనే ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్‌కు దమ్ముంటే ప్రెస్ మీట్ పెట్టి కర్ణాటకలో బీజేపీని ఓడగొట్టాలని చెప్పాలన్నారు. టీఎస్ పీఎస్ సీ పేపర్లను మార్కెట్లో అమ్ముకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తొమ్మిదేళ్లలో సర్కార్ అన్నింట్లో విఫలం అయ్యిం దన్నారు. ప్రశ్నాపత్రాలు జిరాక్స్ షాపుల్లో దొరుకుతున్నాయన్నారు. నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులు నష్టపోతే కనీసం ఆదుకోవడం లేదన్నారు.

కేసీఆర్ రాజకీయాల మీద మాత్రమే దృష్టి పెట్టారని పండించిన పంట,తడిసి ధాన్యం కొనట్లేదని విమర్శించారు. మే 8న సరూర్ నగర్లో జరగనున్న నిరుద్యోగ మార్చ్‌ను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.

## కెటిఆర్‌ను విచారించాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

కేటీఆర్ నాకేం సంబంధం. పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత కేటీఆర్‌దే. సిట్ దర్యాప్తు ప్రగతి భవన్ నుంచే నడుస్తోంది. ఎవరిని విచారిం చాలి? ఎవరి పేర్లు చేర్చాలి అనేది ప్రగతి భవన్ డైరెక్షన్ నుంచే నడుస్తోంది. ఐటీ శాఖ బాధ్యత వహించకపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? రాష్ట్రంలో ప్రతి సిస్టంకి ఐటీ శాఖనే బాధ్యత వహించాలి. టీఎస్‌పీఎస్సీలో ఉన్న సిస్టమ్స్‌కి ఆడిట్ సర్టిఫికెట్స్ ఉన్నాయా? టీఎస్‌పీఎస్సీ సిస్టమ్స్ మళ్ళీ హ్యాక్ జరగదని గ్యారెంటీ ఏంటని షర్మిల అన్నారు. పేపర్ లీక్ కేసులో ఐటీ శాఖ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక ఐపీ అడ్రస్, పాస్ వర్డ్ తెలిసినంత మాత్రానా పేపర్ లీక్ చేయొచ్చా అని ప్రశ్నించారు. ఎవరు పడితే వాళ్లు సిస్టమ్ యాక్సిస్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ కేసులో ఐటీ శాఖ వైఫల్యంపై దర్యాప్తు చేయాలన్నారు. ఐటీ శాఖ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే సిట్ తో దర్యాప్తు చేస్తున్నారని ఆరోపించారు. ఐటీ శాఖ వైఫల్యంపై మంత్రి కేటీఆర్ బాధ్యత వహించాలన్నారు. అసలు టీఎస్ పీఎస్సీ అడిట్స్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సిస్టమ్స్‌కు ఆడిట్ సర్టిఫికేట్స్ ఉన్నాయా లేదా చెప్పాలన్నారు. కామన్ మ్యాన్ కు అంత సులభంగా ఐపీ అడ్రస్ ఎలా తెలుస్తుం దన్నారు. ఒక ఐటీ మంత్రిగా ఉండి పేపర్ లీక్ కేసుకు సంబంధం లేదని కేటీఆర్ ఎలా అంటారని ప్రశ్నించారు. పేపర్ లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసీఆర్ ఇంత వరకు ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. బిశ్వాల్ కమిటీ దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు ఉన్నాయని ఖాళీగా ఉన్నాయని చెప్పిందన్నారు. తొమ్మిదేళ్లు అవుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ పక్రియను పూర్తి చేయలేదన్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## రిక్టరు స్కేలుపై 6.3గా నమోదు

**టోక్యో,మే5(ప్రజా మంటలు) :** జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. శుక్రవారం భూ ప్రకంపనలు ఏర్పడ్డాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాం దోళనకు గురై ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.3గా నమోదైంది. సెంట్రల్ జపాన్ లోని ఇషికావా ప్రిఫెక్చర్ లో భూమికి 10 కి. మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు జపాన్ మెటరాలజికల్ ఏజెన్సీ పేర్కొంది. భూకంపం నేపథ్యంలో జపాన్ కు సునామీ ముప్పు లేదని జపాన్ మెటరాలజికల్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. అయితే సముద్ర మట్టానికి 20 సెం.మీ కంటే తక్కువలో స్వల్ప మార్పులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. జపాన్ లో నెలరోజు వ్యవధిలోనే భూకంపం సంభవించడం ఇది రెండోసారి. జపాన్‌లో మే 1వ తేదీన స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.9గా నమోదైంది.

జపాన్‌లోని కట్సురెన్ -హెబారుకు తూర్పు ఆగ్నేయంగా 79 కి.మీ దూరంలో భూకంపం సంభవించింది. 10.8 కి.మీ లోతులో భూకంప తీవ్రత ఉందని పేర్కొంది.

## హుస్నాబాద్ అంతా

# గులాబీమయం

**(మొదటి పేజీ తరువాయి)**

డిగ్రీ కాలేజ్,1కోటి రూపాయలతో నిర్మించిన ఎస్టీ ఉమెన్స్ హాస్టల్, 16 కోట్ల 46 లక్షలతో నిర్మించిన రెండు పడకల ఇండ్లను2 కోట్లతో నిర్మించిన టిటిసి సెంటర్ ను 10 లక్షలతో నెలకొల్పిన బస్తీ దావఖానా 1కోటి 20 లక్షలతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. అలాగే 3కోట్ల50 లక్షలతో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ కోసం శంకుస్థాపన చేశారు.

**మొత్తం అభివృద్ధి పనుల విలువ 27 కోట్ల 51 లక్షలు.**

అనంతరం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో గ్రౌండ్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ డిపో గ్రౌండ్ అంత గులాబీ మయం అయిందని ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గారిని పొగడ్తలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే అజాతశత్రువు, చీమకు కూడా హామీ చేయరని మంచి మనిషి అని, కానీ పని విషయంలో చాలా ఘటికుడని, పని కావాలంటే వెంటపడి మరి సాధించుకుంటారన్నారు. హుస్నాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, ఒకప్పుడు మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని కేటీఆర్ గారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. హనుమంతుని గుడి లేని ఊరు లేదు, అలాగే కేసీఆర్ పథకాలు అందని ఇల్లు హుస్నాబాద్ నియోజకవర్గం లో లేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కల్పవల్లి గౌరవెల్లి ప్రాజెక్టు అన్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగేళ్లలో రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేశారని, గోదావరి జలాలతో తెలంగాణ రైతుల కాళ్లు కడిగారని అన్నారు. గత ప్రభుత్వాలు కనీసం 6 గంటలు కరెంట్ ఇవ్వలేదని కానీ, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తుందని అన్నారు. తండా వాసులతో మాట్లాడి నీళ్లు వస్తున్నాయా అడుగుతే వారు హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఎట్లా నీళ్లు వస్తున్నాయో మా బంజారా తండాలలో ఆ విధంగానే నీళ్లు వస్తున్నాయని సంతోషంగా చెప్పారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా 11 తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయని, నియోజకవర్గంలో 11,000 మందికి కళ్యాణ లక్ష్మి వచ్చిందని అన్నారు. సతీష్ కుమార్ ని ఈసారి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించండి అని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికిప్పుడే హుస్నాబాద్ నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం 25 కోట్లు మంజూరు చేస్తున్నానని సభా వేదికగా కేటీఆర్ ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ భవనం, జూనియర్ కాలేజ్ భవనం, హాస్పిటల్, ఇండోర్ స్టేడియం ఇట్లా... చెప్పుకుంటూ పోతే ఒక గంట సేపైనా సరిపోదు.

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి గురించి




అని కితాబు ఇచ్చారు. సతీష్ అన్న చాలా మంచోడని చల్లని మనిషిని అన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... కేటీఆర్ మే 5న హుస్నాబాద్‌కు వస్తున్న అని చెప్పిన సందర్భంలో నేను చాలా ఆలోచించాను, ఏర్పాట్లు పూర్తి అవుతాయా లేదా అని.... కానీ నా యొక్క కార్యకర్తలు, అభిమానులు అందరూ సమన్వయంతో పనిచేసి, యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసి సహకరించారని అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్నారు.

మనకు ముగ్గురు మంత్రుల అండ ఉంది అని హరీష్ రావు, గంగుల కమలాకర్ కేటీఆర్ ... అన్న నాకు ఈ పని ఉంది అని అడగగానే కడప దాటకముందుకే పని చేసి పెడతారని అన్నారు. శనిగరం ప్రాజెక్టుకు నిధులు కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిస్తే 22 కోట్లు విడుదల చేశారని, సింగరాయ ప్రాజెక్టుకు ఐదు కోట్లు మంజూరు చేశారని, మిడ్ మానేరు ఎడమ కాలువ ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలు 200 ఎకరాలు సస్యశ్యామలం అయ్యాయని, అలాగే కాకతీయ కాలువ ద్వారా 6 గ్రామాలు దేవాదుల నుండి భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలలో లో పదివేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయిందని సీఎం కేసీఆర్ తో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని 161 గ్రామాలు హుస్నాబాద్ పట్టణంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని అలాగే, హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన సిసి రోడ్లు పూర్తయ్యాయని, కొండాపూర్, వెన్నంపల్లి గ్రామాలకు అవార్డులు కూడా వచ్చాయని, హుస్నాబాద్ మునిసిపాలిటీకి కూడా జాతీయ అవార్డు వచ్చిందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాకు మాటలు చెప్పడం రాదు, చేతలు మాత్రమే తెలుసు అని అన్నారు. 10 కోట్లు, అడిగితే 20 కోట్లు కేటీఆర్ ఇచ్చారని, అలాగే మున్సిపల్ అభివృద్ధి కోసం 12 కోట్లు కేటాయించారని చెప్పారు అలాగే గౌరవ మా కేటీఆర్ కి కొత్తపల్లి నుండి జనగాం కు హైవే ఇవ్వండి అని ఎమ్మెల్యే కోరగా వెంటనే మంజూరు చేయిస్తాను అని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రమణ మరియు హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డా. సుదీర్ కుమార్, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణా రావు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హరితహారానికి అంకురార్పణ ఇక్కడే

**మొదటిపేజీ తరువాయి..**

గ్రామీణ ప్రాంతాలకూ, పట్టణ ప్రాంతాలకు అవసరమైన పండ్లు, పూల, బ్యూటిఫికేషన్ మొక్కలు పెంచి ఈ ప్రాంతం నుంచి వేరే దగ్గరకు పోకుండా ఇక్కడే లభించేలా ఈ మెగా నర్సరీ నిర్వహణ ఉండాలని అటవీశాఖ అధి కారులను ఆదేశించారు. తేజోవనం అర్బన్ పార్కులో నర్సరీలో పడిపోయిన ఆకులతో వర్మీ కంపోస్టు తయారు చేయాలని సూచించారు. జిల్లా హరిత నిధి 50 లక్షల మొక్కల సామర్థ్యం కలిగి రూ.5.85కోట్లతో మూడేళ్లకు సరిపోయే సెంట్రల్ నర్సరీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. చింతమడక అర్బన్ పార్కు, గజ్వేల్ కల్పక వనం అర్బన్ పార్క్ అభివృద్ధి అంశాలపై అటవీ అధికారులు మంత్రికి వివరించారు. ఈ మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫారెస్ట్ డెవలప్‌మెంట్ ఫోటో సెషన్ తిలకించి, పలు సలహాలు, సూచనలు చేశారు. మంత్రి వెంట జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, రాజన్న సర్కిల్ సీసీఎఫ్- ఐఎఫ్ఎస్ బీ సైదులు, సిద్దిపేట జిల్లా అటవీ శాఖ అధికారి కొత్తపల్లి శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సయ్యద్ ఇక్రముద్దీన్, ఇతర అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాలమూరులో ఐటి టవర్ కేంద్రం

**మొదటిపేజీ తరువాయి..**

మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఐటీ టవర్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.హబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని దివిటిపల్లిలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌ను శని వారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. దివిటిపల్లిలో నాలుగు ఎకరాల్లో ఐదు అంతస్తుల్లో రూ. 40 కోట్ల వ్యయంతో ఈ ఐటీ టవర్‌ను నిర్మించారు. ఇప్పటికే ఈ ఐటీ టవర్‌లో పలు కంపెనీలు తమ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నాయి. శనివారం మంత్రి కేటీఆర్ ఐటీ టవర్‌ను ప్రారంభించగానే ఆయా కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. ఐటీ టవర్ నిర్మాణానికి 2018, జులై నెలలో మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే.


# కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు

తండాలలో నీటి సరఫరా గురించి అడిగినప్పుడు, బంజారాహిల్స్ లో ఎట్లా నీళ్లు వస్తున్నాయో..అట్లా మా తాండలలో కూడా తాగునీరు వస్తున్నాయని పేర్కొన్నారు.మహిళలకు తాగునీటి సమస్యలు లేవని సంతోషిస్తున్నాను అని రామారావు అన్నారు. గతంలో హుస్నాబాద్ కరువు, ఎండిపోయిన భూములకు పేరుగాంచింది. భగీరథ మహర్షి లాంటి ముఖ్యమంత్రి గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మించి గోదావరి నదీ జలాలను హుస్నాబాద్‌కు తీసుకొచ్చి రైతులకు సాగునీరు అందేలా చేశారన్నారు. 40ఏళ్ల తండా వాసుల గోసను తీర్చి గిరిజనుల స్వయం పాలన కోసం పంచాయితీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దే అన్నారు. కేసీఆర్ కంటే ముందున్న ఏ ముఖ్యమంత్రి కి ఆడబిడ్డల కష్టాలు తీర్చాలనే ఆలోచన లేదని అన్నారు.ఏటా 14 లక్షల మంది వధువులకు లక్ష 16 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఒక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినప్పుడు తమ జీవితకాలంలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రజలు భయపడేవారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నాలుగేళ్లలో పూర్తి చేశారు.

కాంగ్రెస్ హయాంలో రైతాంగానికి ఆరు గంటల పాటు కరెంటు సరఫరా అయ్యేదని, ఇప్పుడు రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్‌లో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జాబితా చేసిన మంత్రి, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయినప్పుడు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉండగా నేడు రూ.1200కి పెరిగింది. స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనం మొత్తం రప్పిస్తానని హామీ ఇచ్చినా ఒక్క రూపాయి కూడా వెనక్కి తీసుకురాలేదు. బదులుగా, పెద్ద నోట్ల రద్దు ద్వారా మహిళలు, చిరు వ్యాపారులు మరియు ఇతరులు చాలా అసౌకర్యానికి గురయ్యారని ఆయన గుర్తు చేశారు.

**నాలుగేండ్లల్లో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం చేసాడో చెప్పే దమ్ముందా...!**

దురదృష్టవశాత్తు, కరీంనగర్‌కు చెందిన స్థానిక బిజెపి ఎంపి బండి సంజయ్‌కు అభివృద్ధి పట్ల అవగాహన, ముందుచూపు లేదు. అతను ఎప్పుడూ మత రాజకీయాలలో మునిగిపోతాడు. రాజకీయ మైలేజ్ పొందడం కోసం మసీదులను తవ్వాలని పట్టుబట్టాడు, అలాంటి ఎంపీ మనకు అవసరమా కాలువలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు భూములు తవ్వాలని, బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే కరీంనగర్‌కు త్రిపుల్ ఐటీ వచ్చి ఉండేదని, అనేక అభివృద్ధి పనులు



చేపట్టేవారని మంత్రి అన్నారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ను ఇంటికి పంపించి, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి బీ వినోద్ కుమార్‌ను ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైంది అని అన్నారు.కాంగ్రెస్ వారిని చూస్తే నవ్వాలో ఏడువాలో తెలియడం లేదన్నారు. ఒకసారి అవకాశం అంటున్న కాంగ్రెస్ కు 75 ఎళ్లలో పదిసార్లు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు.

నిన్న మొన్నటిదాకా చావగొట్టిన దౌర్భాగ్య పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మరొక అవకాశం ఇవ్వాలని అడగడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం ఎర్రబెల్లి, కన్నారం గ్రామాలను పాత భీమదేవరపల్లి మండలంలోనే కలపాలని మాకు అన్నివిధాలుగా అనుకూలంగా వాణిజ్య పరంగా, రవాణా పరంగా మాకు అనుకూలంగా ఉంది అని మాకు వేలేరు మండలం వద్దు అని గ్రామస్తులు మంత్రి కేటీఆర్ కు విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి వేలేరు మండలం నుండి ఎర్రబెల్లి, కన్నారం గ్రామాలు తీసేసి పాత భీమదేవరపల్లి మండలంలోనే విలీనం అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలి అని రామారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుదీర్ బాబు, కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు జివి రామకృష్ణారావు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కర్ర శ్రీహరి, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, జడ్పీటీసీ భూక్య మంగ శ్రీనివాస్, ఎఎంసీ చైర్మన్ ఎడబోయిన రజని తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రజిత కృష్ణమాచారి, బిఆర్ఎస్ మండల అద్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పెసరు సాంబరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, పలు మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వెన్నుముకగా బిఆర్ఎస్ పార్టీ

**హుస్నాబాద్ 05 ,( ప్రజా మంటలు బ్యూరో):** కరువు ప్రాంతానికి నీరు అందించి గోదావరి, కృష్ణ జలాలను తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెలుతున్న బిఆర్ఎస్ పార్టీని చిన్న చూపులు చూస్తున్నాయని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు వెన్నుముకగా ఉంటున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ప్రస్తుత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంతో పాటు కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చే వరకు ప్రతి ఒక్కరు శ్రమించాలని తెలిపారు.

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్**



# విద్యుత్ భద్రత వారోత్సవాలు

**కొడిమ్యాల మే 05 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు సందర్భంగ ఏఈ ఎన్‌పిడిసిఎల్ కొడిమ్యాల మరియు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన మరియు భద్రత సూచనలు తెలపడం జరిగింది. ఈ అవగాహన సమావేశం నకు సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాల మేరు కులస్తుల ఆధ్వర్యంలో మేరు కుల దైవం శ్రీ జరగిరి శంకర దాసమయ్య జయంతి వేడుకలు

**కొడిమ్యాల మే 05 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో మేర కులస్తుల ఆధ్వర్యంలో మహానుభావులు ఈశ్వర దాసు మరియు చండికా పరమేశ్వరి పుణ్య దంపతులకు వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున పున్నమి చంద్రుని పోలిన శరీరాన్ని మరియు తేజోవంతమైన నయనాలు, జ్ఞానము కలిగిన మేరుకుల దైవము శ్రీశ్రీశ్రీ జరగిరి శంకర దాసమయ్య ఈరోజు జనించెను.



వారి (జయంతి) జన్మదినోత్సవం సందర్భంగా మేరుకుల సంఘం కొడిమ్యాల ఆధ్వర్యంలో శంకర దాసమయ్య దైవముకు పూజించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మేరు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ శిక్షణ శిబిరానికి ఎంపిక

**గొల్లపల్లి మే 05 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం ధమ్మన్నపేట గ్రామానికి చెందిన జగిత్యాల జిల్లా సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్ జాతీయ స్థాయి క్రీడా అభివృద్ధి అకాడమీ సంస్థలో ఈ నెల 8 తేదీ నుండి 45 రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ కోర్స్ శిక్షణా శిబిరానికి ఎంపిక కావడం జరిగింది. ఈ శిక్షణ శిబిరం పంజాబ్ రాష్ట్రం పాఠ్యాలా పట్టణంలోని స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ ఇండియా (ఎస్.ఏ.ఐ.) పర్యవేక్షణలో జరుగుతుంది ఎంపికైన క్రీడాకారుడు కేంద్ర పారామిలిటరీ సిఐఎస్‌ఎఫ్ లో జవాన్ గా పని



చేస్తున్నాడు. మహేందర్ యూనివర్సిటీ మరియు రాష్ట్ర స్థాయి మరియు పోలీస్ క్రీడల్లో మంచి ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక కావడం జరిగింది. శిక్షణ పూర్తి చేసిన తరువాత జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మండలాలకు బాక్సింగ్ క్రీడని విస్తరించేలా శిక్షణ కార్యక్రమాలు చేపడతానని మహేందర్ తెలియజేశారు. మహేందర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాక్సింగ్ ట్రైనింగ్ కి సెలెక్ట్ కావడం పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత అభినందనలు తెలియజేశారు.

# బజరంగ్ దళ్ నిషేధం

### హిందువుల మనోభావాలకు దెబ్బతీస్తుంది

**వేములవాడ మే 05 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఓట్ల కోసం కర్ణాటకలో బజరంగ్దళ్‌ను నిషేధిస్తామనడం హిందువుల మనోభావాలు దెబ్బ తిస్తుందని ప్రతాప రామకృష్ణ అన్నారు. రాజకీయాల కోసం అధికారం కోసం



కాంగ్రెస్ పార్టీ చేసే ప్రయత్నాలకు నిరసనగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల ముందు హనుమాన్ చాలీసా చదవాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తా ఉంది, అరెస్టులను ఖండిస్తున్నాం అన్నారు. వేములవాడలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ను గృహ నిర్బంధం చేయడం జరిగింది.

## కెసిఆర్‌కు పాలాభిషేకం చేసిన కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్లు

**రాయికల్ మే 05 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారు. ఈనేపథ్యంలో రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ లు మొసారపు సంతోష్, కడకుంట్ల భూమయ్య, కెసిఆర్ కు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు



తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ మాట్లాడుతూ.... కోవిడ్ సమయంలో మా ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించినాము. మా కర్తవ్యాన్నిమా బాధ్యతను గుర్తించి సీఎం కేసీఆర్ ఒక దేవుడి లాగా మమ్మల్ని ఆదుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, ఫార్మసిస్ట్ జంషీద్ అలీ, ఖలీల్, ల్యాబ్ టెక్నీషియన్ నవ కుమార్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఎన్సీడీ స్టాఫ్ నర్స్ హేమ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో నుండి పొలేస్తేశ్వర స్వామి ఆలయం వరకు 34 లక్షలతో రహదారి మరమ్మత్తులు మరియు కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత. అనంతరం గ్రామానికి చెందిన 4 గురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరు అయిన 1 లక్ష 10 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మెన్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, రైతు బంధు సమితి కన్వీనర్ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎల్లా రెడ్డి, సర్పంచుల ఫోరం చెరుకు జాన్,గ్రామ శాక అధ్యక్షులు రామ్, శంకర్,మాజీ సర్పంచ్ నరేష్, పాక్స్ డైరెక్టర్ పొచమల్లు, ఏఎంసి డైరెక్టర్ జైరాం సురేష్, రెంటం సత్యనారాయణ, దమ్మ రాజీరెడ్డి, మెళ్ళ శంకరయ్య, భూమయ్య, శ్యామ్, సులోచన, లక్ష్మి, తిరుపతి, మల్లయ్య, గంగారెడ్డి, గిద్ధె శంకర్, శంకె మహేష్, ఎంపిడిఓ రాజేశ్వరి,



డిఈ మిలిందు, ఏఈ రాజమల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫంక్షనల్ వర్టీకల్స్ అమలుపై నిరంతర పర్యవేక్షణ

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** పోలీస్ శాఖలో అమలు చేస్తున్న వర్టీకల్స్ విషయంలో ప్రతి పోలీస్ అధికారి శ్రద్ధ వహించి సమర్ధవంతంగా అమలయ్యేలా చూడాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీస్ శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల వర్టికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు రివార్డులు అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... ఫంక్షనల్ వర్టికల్ ద్వారా పోలీస్ అధికారులకు సిబ్బందికి పని భారం తగ్గుతుంది. టెక్నాలజీ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించవచ్చని. పని విభజన, రోల్ క్లారిటీ ద్వారా ప్రతి ఒక్కరికీ బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు. మరియు ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల ( కెపిఐ రివార్డ్స్) అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు, మరియు ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని




తెలిపారు. ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సిసిటిఎన్ఎస్ అండ్ టిఎస్ కాప్ ఆధారంగా వారి యొక్క పనితనాన్ని బట్టి రివార్డ్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేల ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు.

**కెపిఐ రివార్డ్స్ అందుకున్న వారి వివరాలు:**

స్టేషన్ హౌస్ ఆఫీసర్ (03), ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (03), రిసెప్షన్ (03), బ్లూ కోల్ట్స్(06), సెక్షన్ ఇంచార్జ్ (03), స్టేషన్ రైటర్స్ (03), సిడిఓ కోర్టు (03), టెక్ టీమ్ (03), ట్రాఫిక్ వర్టికల్ (03), 5ఎస్ (03), సెక్షన్ ఇంచార్జ్ (03), రియలైజేషన్ (03), సమన్స్ అండ్ వారెంట్స్ (06), డిసిఆర్బి (03), ఐటి కోర్ (04 ), మొత్తం (52) మంది. పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు (కెపిఐ రివార్డ్స్) అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ బి, డిసిఆర్ బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్ రాజు, శ్రీనివాస్, సరిలాల్ మరియు ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బంది, డిసిఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల మండల కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీస్ వద్ద జూనియర్ పంచాయతీ



కార్యదర్శుల నిరసన దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జూనియర్ పంచాయతీ కార్యదర్శులు యొక్క కష్టాలు గ్రామపంచాయతీలో ఏది చేయాలన్నా రెవెన్యూ పరంగా కానివ్వండి, అసెస్మెంట్‌లు కానివ్వండి, నివేదికలు సమర్పించడం వంటి పనులన్నీ ఒక పంచాయతీ కార్యదర్శి చేయడం జరుగుతుంది.

పంచాయతీ సెక్రటరీలు ప్రతి ఒక్క పని చేశారు. పల్లె ప్రగతి, హరితహారం వంటి కార్యక్రమాలు అన్నిటికీ పంచాయతీ కార్యదర్శులు పనిచేశారు. ఎక్కడికక్కడ కన్నీరు మున్నీరవుతున్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు వాళ్ల పిల్లలను తీసుకుని వచ్చి ఈరోజు ధర్నా కార్యక్రమంలో నిరసన తెలియడం జరుగుతుంది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలి.

గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలి. ఒపిఎస్ లను కూడా రెగ్యులర్ చేయాలి. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రేంత్ నిర్దేశించి ప్రకటించాలి. 317 జి.ఓ. వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలి. కెసిఆర్ ఇప్పటికైనా ఒకసారి ఆలోచించండి ఆలోచించి సమాన పనికి సమాన వేతనం రెగ్యులరైజేషన్ వెంటనే చేయాలి. ఒపిఎస్ లు ఎవరైతే ఉన్నారో వాళ్లను వెంటనే జెపిఎస్ లుగా వెంటనే చేసి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం. జూనియర్ పంచాయతీ సెక్రెటరీ ఎక్కడికక్కడ మద్దతు తెలియజేయడం జరుగుతుంది, భారతీయ జనతా పార్టీ ఎప్పుడు మీకు మద్దతుగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, జగిత్యాల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, కార్యదర్శి పుష్ప, కళావతి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వైద్యశాఖ లోని ఏడు విభాగాల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, క్రమబద్ధీకరణకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల జిల్లా వైద్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు





### అంగరంగ వైభవంగా

# ధనలక్ష్మి ధన్వంతరి కళ్యాణం

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** స్థానిక చింతకుంట చెరువు సమీపంలో పట్టణానికి నైరుతి భాగంలో 108 స్తంభాలతో, ఎంతో అద్భుతంగా నిర్మింపబడిన సూర్యనారాయణ ధనలక్ష్మి సహిత, శ్రీ ధన్వంతరి దేవాలయం పంచమ వార్షికోత్సవం సందర్భంగా, శుక్రవారం మూడవరోజు ధన్వంతరి, ధనలక్ష్మి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనాటి కార్యక్రమం అన్నదానంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న పాల్తేపు శంకర్, గట్టు రాజేందర్, తౌటు రామచంద్రం, కొయ్యడ రమేష్, ఆక్సో రాజు, ఎన్నాకుల ప్రభాకర్, ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు, విష్ణు, ఫని మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ లందరం ఏకమౌదాం

### బీ.సీ. లకు రాజ్యాధికారం కావాలి

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గాజుల నాగరాజు బీ.సీ. లకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడుతూ.... బీసీలకు రాజ్యాధికారం రాదు, బీ.సీ. లు అందరు ఒకటి కారు. ఎవరి స్వార్థం వారిదే. తెలంగాణలో 119 నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో ఎస్సి ఎస్టీ మైనార్టీ వాళ్ళకు 30 నియోజకవర్గాలు ఉన్నాయి. బీసీ నాయకులు ఏం చేస్తున్నారు. బీసీ నియోజకవర్గాలు రిజర్వేషన్ల ప్రకారం కావాలని మీరు ఎందుకు అడగరు. మీరు చేసే తప్పులు మీ పిల్లల మీద పడతాయి. బీ.సీ. ల పార్టీ పెట్టరు. ఇంతవరకు బీ.సీ. ల పార్టీ లేదు. ఇప్పటికైనా స్టార్ట్ చేస్తే ఇంకో పది సంవత్సరాలకు అధికారం వస్తది. బీ.సీ. లు అందరు ఏకమై ఇప్పటికైన తమ సత్తా చాటుకోవాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి భార్గవరామ్, పోతంశెట్టి సతీష్ రాజ్, మానాల కిషన్, వంశీ, బాలె వరుణ్ కూమార్, పెండెం చీన్నగంగాధర్, గాలిపెల్లి గంగాప్రసాద్ తదితరులు పాల్గేన్నారు.

## 2 కోట్లతో ఆధునిక దోభి ఘాట్ మంజూరు

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ రజక కులస్తుల కోసం 2 కోట్లతో ఆధునిక దోభి ఘాట్ మంజూరు కాగా స్థలం సమస్యపై రజక కులసంఘం నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి స్థల విషయంలో సత్వర పరిష్కారం చేయాలని, పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా టెండర్ ప్రక్రియ పూర్తి





చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డాక్టర్ నరేష్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్లు ఆవారి శివకేసరి బాబు, కప్పల శ్రీకాంత్, పంబాల రామ్ కుమార్, కూతురు రాజేష్, జంబర్తి రాజ్ కుమార్, ఎమ్మార్వో రాజేందర్, ఏఈ శరణ్, సర్వేయర్ వెంకట్ నర్సయ్య, నాయకులు కూతురు శేఖర్, అధికారులు రజక కుల సంఘ జిల్లా, మండల, పట్టణ అధ్యక్షులు నారాయణ, పోచాలు, రాజు, కుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ మే 05 (ప్రజామంటలు):** రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు జీవన్ రెడ్డి పేరిట అర్చన చేశారు. శాలువాతో సన్మానం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. వారి వెంట రాయికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, మండ రమేష్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

### నేడు పొలాస సబ్ స్టేషన్ పరిధిలో

# విద్యుత్తుకు అంతరాయం

**జగిత్యాల రూరల్ మే 05 (ప్రజామంటలు):** తేదీ: 06.05.2023 శనివారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు 33 కె.వి. సారంగపూర్ ఫీడర్ లో మరమ్మతులు మరియు పి ఎంఐ ఉన్నందున 33/11 కె.వి. పొలాస సబ్ స్టేషన్ పరధిలోని పొలాస, గుల్లపేట మరియు 33/11కె వి కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలోని కల్లెడ, హబ్సీపూర్, సంగంపల్లి, సోమన్ పల్లి, అనంతారము, గుటరాజ్ పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, కావున వినియోగదారులు సహకరించగలరని బి. సురేందర్ ఏఏఈ ఓ.పి. పొలాస తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో రాజుకుంటున్న రాజకీయ సెగ

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు రాజకీయవేడి అందుకుంది. రాజకీయ పార్టీల నేతలు సమస్యలను ఎత్తిచూపుతూ పరస్పర విమర్శలు చేసుకోవడంతో వేడి రాజుకుంటోంది. సార్వత్రిక ఎన్నికలకు తెలంగాణలో మరో ఆరు నెలల గడువు మాత్రమే ఉంది. ఆంధ్రాలో మరో ఏడాది ఉంది. అయినా రాజకీయంగా అప్పుడే సెగలు పుట్టిస్తున్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ హడావిడి మొదలయ్యింది. తెలంగాణలో ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తోడు వైఎస్ షర్మిల రాజకీయంగా పట్టుకోసం పరుగుతీస్తున్నారు. బిఎస్పిలో చేరిన మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్ కూడా రంగంలో ఉన్నారు. ఇంకోవైపు తెలంగాణ జనసమితి నేత కోదండరామ్ కూడా ఉన్నారు. కర్నాటక ఎన్నికల తరవాత ఈ జోరు మరింత పెరగవచ్చు. మే పదిన అక్కడ ఎన్నికలు జరగబోతున్నాయి. బిఆర్ఎస్ పార్టీతె దేశ రాజకీయాల్లో పోటీ పడతామన్న కెసిఆర్ కర్నాటక ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఢిల్లీలో పార్టీ కార్యాలయం అట్టహాసంగానే ప్రారంభించి..దేశంలో ఉనికిని చాటే యత్నాల్లో ఉన్నారు. ఎపిలో జగన్ ప్రారంభోత్సవాలు, బటన్ నొక్కుళ్లతో రాజకీయంగా చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. అలాగే చంద్రబాబు ఒకవైపు నారా లోకేశ్ మరోవైపు దూకుడు పెంచారు. ఇలా తెలంగాణనే కాదు..ఎపిలో మరో ఏడాదికిముందే ఎన్నికల హడావిడి సాగుతోంది. ఎపిలో ఏడాదికి ముందే అక్కడ కూడా రాజకీయ సెగలు పుట్టిస్తు న్నారు. త్వరలోనే తెలంగాణకు ప్రియాంక గాంధీ రాబోతున్నారు. సభలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలెత్తించాలని చూస్తోంది. మరోవైపు భట్టి విక్రమార్క పాదయాత్రతో ప్రజల దగ్గరకు వెళుతున్నారు. అలాగే నేతలు కూడా అంతా విభేదాలు మరచి ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్‌లో ఐక్యత ఎంతవరకు అన్నది మున్ముందు తేలనుంది. ఎందుకంటే పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి ఏదో రకంగా పొగబెడుతూనే ఉన్నారు. అయన కాళ్లకు ఎక్కడిక్కడ బంధాలు వేస్తున్నారు. బిజెపి చేరికలపైనే ఆధారపడి పనిచేస్తోంది. నేతలంతా ఎక్కడిక్కడ రాజకీయ యాత్రలతో బిజీగా గడపుతున్నారు. ఆంధ్రాలో అధికార, విపక్షాలు ఎన్నికల హడావుడి చేసేస్తున్నాయి, విపక్షాలను చిత్తు చేయాలని అధికార పక్షాలు, అధికార పక్షంలోకి రావాలని విపక్షాలు తొందర పడుతున్నాయి. తెలంగాణలో ప్రతిపక్షాలు కోలుకోకముందే ప్రజల్లో పట్టును మరింత పెంచుకుని వచ్చే ఎన్నికల తర్వాత కూడా అధికారాన్ని సొంతం చేసుకుని బిఆర్ఎస్‌ను అజేయ శక్తిగా తీర్చిదిద్దాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వ్యూహాలు పన్నుతున్నారు. మరోవైపు 2023లో జరిగే ఎన్నికలలో అధికారాన్ని మళ్లీ హస్తగతం చేసుకుని తన వారసుడిగా కుమారుడైన కెటిఆర్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్నదే కెసిఆర్ లక్ష్యంగా ఉందని లక్ష్యమని విపక్షాలు విమర్శలకు దిగుతున్నాయి. ఎపిలో వైకాపా ఎత్తుగడల రాజకీయాలతో టిడిపిని ఆత్మరక్షణలో పడేసింది. వచ్చే ఎన్నికల్లో కూడా అధికారాన్ని అందుకోలేకపోతే, దుకాణం మూసుకోవాల్సి వస్తుందన్న భయంతో ఏపీలో ప్రతిపక్ష టిడిపి ఉంది. కార్యకర్తల్లో భరోసా నింపేందుకు అధినేత చంద్రాబాబు ముందే ఎన్నికల వార్ ప్రకటించారు. చంద్రబాబు




వైకాపాకు దీటుగా నాయకులను సమాయత్తం చేస్తున్నారు. మంత్రులు మొదలు సిఎం జగన్ వరకు టిడిపిపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిని కూడా వైకాపా నేతలు క్యాష్ చేసుకునే పనిలో పడ్డారు. రాజకీయాలు మొత్తంగా ఇప్పుడు వైకాపా చుట్టు తిరుగుతున్నాయి. రాష్ట్రవిభజన తరవాత రెండు రాష్ట్రాల్లో ప్రాభవం కోల్పోయిన కాంగ్రెస్ కథ కంచికే అన్నట్లుగా ఇప్పుడు ఉన్న నేతలు కూడా పెద్దగా కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల నాటికి ముఖ్యనేతలు కూడా అంతర్ధానం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ నేతలు మళ్లీ పంచె భుజాన వేసుకుని వీధుల్లో పడుతూలేస్తూ గత వైభవం కోసం పాకులాడుతున్నా విభజన పాపం ఎపిలో వారిని ముందుకు సాగనీయడం లేదు. ఇప్పటి నుంచే పోరాటాలు చేద్దామన్నా కాలం కలసి రావడం లేదు. అయితే టిడిప లేదంటే వైకాపా అన్న రీతిలో ఎపిలో రాజకీయాలు సాగుతున్నాయి. దీంతో కాంగ్రెస్‌కు స్థానం దాదాపు లేనట్లుగానే గుర్తించాల్సి ఉంది. ఇంచుమించుగా ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఇప్పుడు ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఎపిలో ప్రత్యేకహోదా, తెలంగాణలో ప్రాజెక్టులపై పోరు ప్రధానాంశాలుగా వీరి పోరు సాగుతున్నా తెలంగాణలో ఉన్న పరిస్తితి కూడా ఎపిలో కాంగ్రెస్‌కు లేకుండా పోయింది.

విభజనతో ఎపిలో తుడిచిపెట్టుకు పోయిన కాంగ్రెస్ మెల్లగా పుంజుకోవాలను కుంటున్నా నాయకత్వ సమస్యతో పాటు పరిస్థితు లు కూడా కలసి రావడం లేదు. గతంలో ప్రత్యేకహోదా కోసం కోటి సంతకాల సేకరణ, ధర్నాలు చేపట్టగా ఇప్పుడు మెల్లగా ప్రత్యేకహోదా రాదని తేలిపోవడం, ఇవ్వలేమని కేంద్రం ప్రకటించడంతో దానిపైనే ప్రధానంగా దృష్టి సారించింది. దీనిపై పోరాటం ఇక విఫల ప్రయత్నంగా మారింది. ప్రజలు కూడా దీనిని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏపీ ప్రజలకు చెప్పుకొనేందుకు ఓ బలమైన అస్త్రం లేకుండా పోయింది. ప్రత్యేకహోదా అంశం కాంగ్రెస్‌కు ఆక్సిజన్ నింపుతుందని ఆశించినా లాభం లేకుండా పోయింది. విభజన అపవాదు నుంచి ఏపీ కాంగ్రెస్ పార్టీ బయటపడే పరిస్థితులు కానరావడం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయిన ఏపి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు అనేకులు ఇప్పటికే పార్టీని వీడారు. ధర్మాన, బొత్స తదితరులు పార్టీని వీడి వైకాపాలో కొనసాగుతున్నారు. కొందరు బిజెపిలో చేరారు. మరికొందరు టిడిపిలో దూకారు. కొందరు తెరచాటుకు వెళ్లారు. ప్రభుత్వ విధానాలపై విమర్శలను ఎక్కుపెడుతున్నా ప్రజల్లో కదలిక తేలకపోతున్నారు. రాష్ట్ర విభజన అనంతరం పార్టీని జనంలోకి తీసుకెళ్లేం దుకు ఏపి కాంగ్రెస్ పోరాటం చేసింది. సీనియర్ నేతలు ఎవరూ ఏపి కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించ డంలేదు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు ఇంకా చురుకుగా ఉన్నారు. ఇక్కడ నేతలంతా ఉద్యమంలో ఉన్నారు. వారు గత కొంత కాలంగా ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఇదే దూకుడుతో ముందుకు సాగినా ఏ మేరకు ఫలితం సాధిస్తారని ఇప్పుడే చెప్పలేక పోయినా కాంగ్రెస్ చురుకుగా పోరాడుతోందని చెప్పగలం. టిఆర్ఎస్‌కు దీటుగా ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిలు ఉద్యమిస్తున్నాయి. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నేరుగా టిఆర్ఎస్‌ను ఢీకొంటున్నారు. కెసిఆర్ వ్యూహాలు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పలేం.

విపక్షాలకు దీటుగా ఆయన ఎత్తుగడలు వేస్తున్నారు. కొత్త పథకాలతో ముందుకు వస్తున్నారు. దళితబంధు ప్రకటించిన తరవాత పెద్దగా స్పందన రాకున్నా ఇప్పుడిప్పుడే మెల్లగా ప్రజల్లోకి వెళుతోంది. ఇది పెద్ద అసెట్ కానుంది. పెట్రో,గ్యాస్ ధరలు, వంటనూనెల ధరలు, జిఎస్టీ వంటివి బిజెపికి మైనస్ కానున్నాయి. మొత్తంగా రాజకీయంగా ఇప్పుడు వేడి పుట్టిస్తున్నారు. తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు, ఆంధ్రా లక్ష్యంగా టిడిపి,జనసేన,బిజెపిలు మైదానంలోకి దిగాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## గర్వ భంగం

కోడి ' కొక్కొరుకో ..' అని కూసింది ఆ గ్రామంలో తెల్లారింది.తను కూసినందుకే తెలవారవుతుందని కోడి మురిసి పోయింది. రాను రాను ఆ మురిపెం గర్వం గా మారింది.తాను కూయక పోతే అసలు తెలవారేది కాదని విర్రవీగంది .అటుగా వస్తున్న మేకతో అంది "మేక బావా ..నేను కూత కూయక పోతే తెలవారదు తెలుసా ! ". మేక అందుకు "నిజమే .." అని వత్తాసు పలికింది .

కోడి చెరువు గట్టు పై పోతూ చేపతో అంది."చేప బావా ..నేను కూత కూయక పోతే తెల వారదు తెలుసా ..! " చేప అందుకు "నిజమే"అని కితాబు ఇచ్చింది. ఇంకేముంది కోడికి అమాంతంగా అహం తలకెక్కింది. తాను ఒకరోజు కూత కూయకుండా ఉంటే తెలవారకుండా రోజంతా చీకటిగా ఉండాలని బావించింది .

ఆ విషయం మేకతో చెప్పింది . దానికి మేక" నువ్వొక్క దానివే కాదు నీ బంధువు కోడి లందరిని కూయకుండా చూడు " అని ఉచిత సలహా ఇచ్చింది . చేప తో కూడా చెప్పింది .

చేప కూడా మేక లాగే సలహా ఇచ్చింది. కోడి తన తోటి కోళ్ళందరికి చెప్పింది కూత కూయ కూయకూడదని అన్నీ కోళ్ళు సరేనన్నాయి .


ఏ ఒక్క కోడి కూయలేదు. ఆ రోజు ఆదివారం.ఎప్పటి లాగే తెల్లారింది. గ్రామం లో అందరూ రోజు కూసే కోళ్ళు ఈ రోజు కూయకపోవడం తో గ్రామం లో 'తెగుళ్ళు' ఏమైనా సోకాయేమోనని

అందరూ మాట్లాడు కొని ఎవరి కోడిని వారు ఇంట్లో కోసి కూరవండుకున్నారు .కోడి కూరతో పాటు మేక కూర , చెరువు లోని చేపల పులుసు కూడా ఆ రోజు ఘుమ ఘుమ లాగాయి.కూయనందుకు కోడి ,సలహా ఇచ్చినందుకు మేక, చేప

ఆ రోజు అందరికి ఆహారం అయినాయి .

**నీతి- ఏది ఎవరు కోసం ఆగదు. ఎవరు పని వారు చేసుకోవాలి.**

– కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240



## బడిలో బలగం కథ....!

జంగమయ్య గూడెం అనే ఒక మారుమూల పల్లె లో విశ్వం అనే విద్యార్థి ఐదవ తరగతి చదువుచుండేవాడు. అతనికి కథలంటే చాలా ఇష్టం. ప్రతి శనివారం పాఠశాలలో నిర్వహించే బాలసభ కార్యక్రమంలో పాల్గొనేవాడు.

ఓ శనివారం రోజున కథల కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. పిల్లందరూ ఏదో ఒక కథ చెప్పడానికి సంసిద్ధులయ్యారు. వేదిక మీద ప్రధానోపాధ్యాయులు గురునాథం, ఇతర ఉపాధ్యాయ బృందం అందరూ కూర్చున్నారు. పిల్లలందరూ ఒకరి తర్వాత ఒకరు వచ్చి తమకు తోచిన విధంగా కథలు చెప్పడం ప్రారంభించారు. అందులో విశ్వం అనే విద్యార్థి లేచి వచ్చి అందరికి నమస్కారం అంటూ తన కథను చెప్పడం ఇలా మొదలు పెట్టాడు .

" మా ఊర్లో మొన్న సాయంత్రం గ్రామపంచాయతీ కాడ ఉచితంగా బలగం సినిమా వేశారు. మా అమ్మ నాన్నతో పాటు నేను కూడా వెళ్లాను. సినిమా చూస్తుంటే మా అమ్మ ఏడవడం మొదలు పెట్టింది. మా నాన్న వుకో.. వుకో... అంటూ మా అమ్మ వైపు సైగ చేస్తున్నాడు. అందరూ చూస్తున్నరే.. జర వుకోవే...అని బ్రతిమాలాడు. కమ్మరి లక్ష్మమ్మ కూడా వాళ్ల అయ్యను తలుచుకుని శోకం పెట్టి గట్టిగా ఏడ్చింది. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు ఊరు ఊరంతా బాధపడ్డరు. సినిమాలో కొమురయ్య తాత చనిపోవడం, ఆయన్ను పారేస్తుంటే చాలా ఏడుపు వచ్చింది. పిట్ట ముట్టుకుంటే ఆ కుటుంబంలో పరిస్థితులు దుఃఖాన్ని కలిగించాయి. సినిమా చూస్తున్నంత సేపు మా ఊరిలో జరుగుతున్నట్టే అనిపించింది. చివరి పాట వచ్చినప్పుడు మా అమ్మ, మా నాయన, నేను అందరం ఏడ్చినం సార్. రాత్రి ఇంటికి పోయినంక సినిమాలో జరిగిన అంశాలను మా ఇంట్లో జరిగిన అంశాలతో ముచ్చట్లు పెట్టి ఏడ్చారు. మా నాయనకు మా కక్కయ్యకు మూడేళ్ల నుండి మాటలు లేవు. మాట్లాడుకోవడం లేదు. వాళ్ళ ఇంటికి మేం పోము, మా ఇంటికి వాళ్ళు రారు. కడప తొక్కుడే లేదు. ఫంక్షన్లప్పుడు కూడా మా చిన్నమ్మ మా అమ్మ మాట్లాడుకోరు. పిల్లలమైన మమ్ములను కూడా మాట్లాడుకొనిచ్చే వాళ్ళుకాదు. జర నిన్నటి నుండే మాట్లాడుకోవడం చేస్తున్నారు. నాకు మస్తు సంతోషం కలిగింది సార్. సినిమా అయితే మస్తుగా ఉంది. మల్ల మల్ల సూడాలనిపించింది. పెద్ద స్క్రీన్ మీద ఏర్పాటుచేసిన మా సర్పంచ్ కి దండం పెడుతున్న. ఈ సినిమాను మీరు కూడా సూడండి సార్ అంటూ విశ్వం గుక్కపట్టి ఏడ్చాడు. సినిమా తీసిన వేణు సార్‌కు, దిల్ రాజు సార్‌కు, కొమురయ్య తాతకు, పాట పాడిన మంగ్లీ అక్కకు, మొగిలయ్యకు, కొమురమ్మకు, అందులో నటించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్న. ఈ బలగం సినిమా కథను చెబుతున్నంత సేపు విన్న పెద్ద సార్ కు, టీచర్లందరికీ, నాతోటి ఫ్రెండ్స్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్న అని రెండు చేతులు జోడించి ఎంతో భావోద్వేగంగా కథ ముగించాడు .

విశ్వం కథ చెప్పిన తీరును సార్లంతా మెచ్చుకుని అతనికి మంచి బహుమతిని అందించారు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

## ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు

### మే 6...కోకా సుబ్బారావు వర్ధంతి

రాజ్యాంగ సంక్రమిత ప్రాథమిక హక్కులను, సవరించేందుకు చట్ట సభలకు వీలులేదని, అలాగే చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.

కోకా సుబ్బారావు (జూలై 15, 1902 – మే 6, 1976)



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి, తొమ్మిదవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి.

రాజమండ్రిలో 1902 జూలై 15న కోకా సుబ్బారావు విద్యావంతులైన వెలమ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సుబ్రమణ్యేశ్వర నాయుడు కూడా రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నిక గన్నారు. తండ్రి చిన్నతనంలోనే మరణించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పొందిన తరువాత, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. అక్కడ మంచి క్రీడాకారునిగా రాణించారు.

టంగుటూరి ప్రకాశం పంతులుకు జూనియరుగా ఉన్న తన మామయ్య పి.వెంకట రమణారావు నాయుడు వద్ద సుబ్బారావు జూనియర్‌గా వృత్తి ప్రారంభించారు. .

వెంకట రమణారావు మద్రాసు ఉన్నత న్యాయస్థానంకు జడ్జిగా పదవోన్నతి పొందిన తర్వాత, సుబ్బారావు తన బావమరిది పి.వి.రాజమన్నార్ తో కలిసి ప్రాక్టీసు కొనసాగించారు. రాజమన్నార్ ఆ తరువాతి కాలంలో అడ్వకేట్ జనరల్, తర్వాత మద్రాసు ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. వీరిరువురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రధాన కేసులన్నీ చేపట్టారు. 1948లో సుబ్బారావు బెంచికీ నియమించ బడ్డారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజాజీ, సీనియర్ జడ్జి అయిన గోవింద మీనన్ ను 1954లో గుంటూరులో ఏర్పాటు కానున్న ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలను కున్నారు, అయితే ప్రకాశం పంతులు... హైకోర్టు ఏర్పాటును పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిగా సుబ్బారావే కావాలని పట్టుబట్టిన కారణంగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుబ్బారావు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు.

1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో, సుబ్బారావు విశ్వ విద్యాలయపు తొలి సంచాలకులుగా నియమించ బడ్డారు. విశ్వ విద్యాలయల చట్టాన్ని సవరించి రాష్ట్ర గవర్నరుకు విశ్వవిద్యాలయాల సంచాలక పదవిని పునరుద్ధరించే వరకు సుబ్బారావు ఆ పదవిలో కొనసాగారు.

మద్రాసు హైకోర్టులో జడ్జిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత 1958 జనవరి 31న ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమించ బడ్డారు. 1966 జూన్ 30న కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితుడయ్యారు. ఆయన వ్రాసిన తీర్పులలో ప్రసిద్ధ గోలక్‌నాథ్ – పంజాబ్ రాష్ట్రం కేసు అత్యంత ప్రముఖమైనది. ఈ కేసులో భారత రాజ్యాంగం ఆపాదించిన ప్రాథమిక హక్కులను చట్టసభలు సవరించేందుకు వీలులేదని తీర్పునిచ్చారు. చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారంలేదని చారిత్రాత్మిక తీర్పులో పేర్కొన్నారు. ప్రధాన న్యాయవాది సుబ్బారావు, జస్టిస్ షా, సిక్రి, షిలత్, వైదియలింగంతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని ప్రకటించింది. అలా పౌరుల ప్రాథమిక హక్కుల భంగంకు సంబంధించిన కేసుల విషయం వచ్చినపుడల్లా కోకా సుబ్బారావు పేరు గుర్తుకు రాక మానదు.

సుబ్బారావు భారత నాలుగవ రాష్ట్రపతి ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీల యొక్క ఏకగ్రీవ అభ్యర్థిగా పోటీ చేయటానికి వీలుగా 1967 ఏప్రిల్ 11న న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. అయితే ఆ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జాకీర్ హుస్సేన్ చేతిలో ఓటమి చవి చూశారు.

సుబ్బారావు మే 6, 1976న బెంగుళూరులో మరణించారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది.

సుమారు 55 ఏళ్ల తర్వాత మరో తెలుగు వ్యక్తి జస్టిస్ ఎన్వి రమణ కు ఈ అరుదైన అవకాశం లభించడం విశేషం.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# అటకెక్కిన సమగ్ర పంటల బీమా

ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్స హించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయం లో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్స హించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారిని రోడ్డున పడేలా చేస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లు తున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్టపోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయకపోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఈ సీజన్‌లో అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటల కు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగిం చుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అంద జేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతం గా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతుల కు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవిం చినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామిక వేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి.

# కూరగాయల ధరలు పైపైకి...

మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. మొన్నటిదాకా ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి.



ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.40కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో 50 వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.45కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

## సజ్జన సాంగత్యమే మేలు!

మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచుతుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడుతుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికాసాన్ని కలిగిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలుపులు, తాళాలు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా దిగంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అది అపురూపమైనదే గానీ ఎవరికీ అందుబాటులోకి రానిది మాత్రం కాదు. దాన్ని అందరూ నుభవించవచ్చు. అనుభూతించవచ్చు. అదే దాని ప్రత్యేకత. నిజానికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోందంటే దానికి కారణం, మూలం... ప్రేమే. ప్రేమ... భగవంతుడి ప్రతిరూపమే. ఆయన కల్యాణ గుణమేఇంత అద్భుతమైన ప్రేమను నిత్యజీవితంలో అనుభవిస్తున్న లోకం ఎంతో ఆనందంలో ఓలలాడాలి కదా... మరి ఈ దుఃఖం ఏమిటి, ఈ విషాదం ఏమిటి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖత్వం, దురాశ... ఈ దుర్గుణాలవల్ల వంచనకు గురవుతున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.



## గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లక్ష ఏడువేల ఎకరాలు సస్యశ్యామలం

### త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ 05, (ప్రజా మంటలు బ్యూరో):** హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు ప్రాజెక్టును అడ్డుకునే దిశగా గ్రీన్ ట్రిబ్యూనల్ కు వెళ్లారని కానీ ప్రజల ఆకాంక్ష మేరకు రైతులకు క్షేమం కోరకు గ్రీన్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుకు అనుమతి ఇస్తారని త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ప్రాంతంలో నిర్మిస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టు త్వరలోనే పూర్తి కానున్నదని తద్వారా 1 లక్ష ఏడు వేల ఎకరాలకు సాగునీరు హుస్నాబాద్ ప్రాంతం సస్యశ్యామలం కానుందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా హుస్నాబాద్ పట్టణానికి వరుసగా రెండు సార్లు అవార్డులు రావడం హుస్నాబాద్ అభివృద్ధికి నిదర్శన మన్నారు. వేగవంతంగా అభివృద్ధి అవుతున్న పట్టణం మన హుస్నాబాద్ అని వెల్లడించారు. మరో రూ.25 కోట్ల రూపాయలను హుస్నాబాద్ నియోజకవర్గ వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసిన మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలని తెలియచేసారు.

## షటిల్ ఆడిన మంత్రి కేటీఆర్

### క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయి

**హుస్నాబాద్ 05,( ప్రజా మంటలు బ్యూరో):** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయి అని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



అవకాశం దొరికిన ప్రతిసారి తనలో ఉన్న క్రీడాకారుణ్ని బయటకు తీస్తూ ఉంటారు. ఇప్పటికే పలుమార్లు తనలో ఉన్న క్రికెటర్, బాస్కెట్ బాల్ ప్లేయర్ని మనకు చూపించిన కేటీఆర్ తనలో ఉన్న షటిల్ స్టార్ను కూడా చూపించారు. కోటి రూపాయలతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించిన కేటీఆర్ ఈ సందర్భంగా కాసేపు షటిల్ ఆడి సందడి చేశారు.

## కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ కుమార్ మళ్ళీ పోటి చేస్తారు

### - మంత్రి కేటీఆర్

**హుస్నాబాద్ 05 ,( ప్రజా మంటలు బ్యూరో):** తెలంగాణలో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఇప్పుడి నుంచే కార్యచరణ ప్రారంభించాయి. కాంగ్రెస్ హాత్ సే హాత్ యాత్ర, నిరుద్యోగ నిరసన ర్యాలీ.. బీజేపీ పాదయాత్రలు, కార్నర్ మీటింగ్స్.. అధికార బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఇటీవల జాతీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. ఇందులో భాగంగా మంత్రి కేటీఆర్ స్పీడ్ పెంచారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహిస్తూ పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్నారు.
కాగా, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ ఆశ్వీరాద సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ నుండి తొలి ఎంపీ అభ్యర్థిని కేటీఆర్ ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ నుండి స్థానం నుండి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుఫున బోయినపల్లి వినోద్ కుమార్ బరిలోకి దిగుతారని కేటీఆర్ హుస్నాబాద్ సభలో ప్రకటించారు.



కేటీఆర్ ప్రకటనతో కరీంనగర్ పార్లమెంట్ స్థానంపై ఉన్న సస్పెన్స్‌కు తెర వీడింది. కరీంనగర్ ఎంపీగా మళ్ళీ వినోద్ కుమార్‌ను గెలిపించి.. బండి సంజయ్‌ను ఇంటికి పంపాలని సూచించారు. కరీంనగర్ నుంచి బిజెపి ఎంపీగా ఉన్న బండి సంజయ్ నాలుగేండ్లలో ఏం చేశాడో చెప్పే దమ్మందా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. కరీంనగర్ ఎంపీ ఎవరంటే చెప్పుకోవడానికి తనకు సిగ్గు అయింతుదని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా మళ్ళీ వినోద్ కుమార్ ను గెలిపించి.. బండి సంజయ్ ను ఇంటికి పంపాలని సూచించారు. 75 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేయలేదని కెటిఆర్ విమర్శించారు.వినోద్ కుమార్ ను ఓడగొట్టి ఒక పిచ్చోన్ని గెలిపించుకున్నారని వ్యాఖ్యానించారు. మసీదులు తవ్వుదాం..శవం వెళ్తే మీది..శివమ్ వెళ్తే మాదంటాడు అని చెప్పారు.ఒక్క మంచి పని చేసిన మొఖం ఈ ఎంపీకి ఉందా..? అని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్ళీ ఒక ఛాన్స్ ఇవ్వాలని ఏ మొఖం పెట్టుకొని అడుగుతున్నారని ఆ పార్టీ నేతలను కెటిఆర్ ప్రశ్నించారు. మళ్ళీ మనందరం కలిసి వినోద్ కుమార్ ని గెలిపించుకొవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఇక, గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుఫున కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసిన బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్‌పై ఓటమి పాలయ్యారు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకు కేబినెట్ హోదాతో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

## తెలంగాణకు మోడీ ఏం చేసిండో చెప్పాలే : మంత్రి కేటీఆర్

**హుస్నాబాద్, మే 05 (ప్రజా మంటలు బ్యూరో):** అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ పెద్ద పెద్ద మాటలు చెప్పిండని, ఇంత వరకు ఏం చేసిండో చెప్పాలని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. నల్లధనంను బయటకు తెస్తా, దేశంలో ఉండే ప్రతి పేదోడికి, రైతులకు ఇస్తానని చెప్పిన డబ్బులు వేయాలేదని అందరిని జన్‌దన్ ఖాతా తెరవమన్నాడు తప్పా అల్ల ఎసిందిలేదని మంత్రి దుయ్యాబట్టారు.మోడీ వచ్చినప్పుడు సిలిండర్ ధర రూ. 400 ఉండేదని అయ్యాలా రూ. 1200కు పెంచిండన్నారు. ప్రధాని మోడీ ధరలు పెంచి ఆడబిడ్డల ఉసురుపోసుకుంటుండన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తాన్నాడు చేయలే, ఇలా చెప్పిన హామీలన్ని గాలికి వదిలేసి మోడీ గాలిలో తిరుగుతున్నాడని ఎద్దేవా చేశాడు.నరేంద్రమోడీ పేద ప్రజలకు చేసిందేమి లేదు గానీ బడాయి మాటలు మాట్లాడడం తప్పా ఏమీ లేదన్నారు. ఇక్కడ బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు



మాట్లాడుతున్నారని వారికి దమ్ముంటే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు తెచ్చి చూపించాలని సవాల్ విసిరారు. అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

# ముగిసిన నారసింహ నవరాత్రులు

### రామ కిష్టయ్య సంగన భట్ల

**ధర్మపురి మే 05 (ప్రజామంటలు):** సుప్ర సిద్ధ ప్రాచీన పుణ్య క్షేత్ర మైన ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహిం చిన నరసింహ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనం గా ముగిసాయి. తొమ్మిది రోజుల నవరాత్రుల ముగింపుగా శుక్రవారం పారణ నిర్వహించారు. ప్రత్యేక విశేష నృసింహ పూజలను వైదిక మంత్రాలతో, చతుర్వేద ఘోషలతో, అఖండ వైభవంగా విధి విధాన వేదోక్త సనాతన సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్ సంకటాల, పునరుద్ధరణ కమిటీ భాగస్వామ్యంతో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశశర్మ, ముత్యాల శర్మ ఆచార్యత్వంలో ఆలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ళ శ్రీనివాసాచార్య, రమణాచార్య, నరసింహమూర్తి, హరినాథాచార్య, కిరణ్, అశ్విన్, వంశీ, విజయ్, కళ్యాణ్ తదితరులు సాంప్రదాయ పద్ధతిలో అర్చనలు, ప్రత్యేక పూజలు గావించారు. పంచోపనిషత్ యుక్త ఏక, ద్వయ, త్రయ, పంచ, నాగ, నక్షత్ర, కుంభ హారతులు, మహా మంత్రపుష్పం, ఇత్యాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త్యావేశాలతో చేసిన భజనలు క్షేత్రంలో ప్రతి ధ్వనించి, అలౌకిక ఆనందాన్ని కలుగజేశాయి. వేలాదిమంది భక్తులు ప్రధానాలయాల ఆవరణలలో వేచియుండి, తమ ఇష్ట దైవాలను నిరంతర కైమోడుపులతో ప్రార్ధించి, వేదపండితుల మహదాశీర్వచనాలు పొందారు. అనాదిగా నర సింహ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న రొట్టె, దేవళ్ళ వంశజుల గృహాలలో శుక్రవారం ప్రత్యేక ముగింపు పూజలొనరించి, రుత్విక్ దక్షిణ, పారణ గావించి, అన్నదాన కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహించారు.



### గోదావరిలో పౌర్ణమి స్నానాలు:

గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో వైశాఖ పౌర్ణమి పర్వదిన వేడుకలు శుక్ర వారం వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. వైశాఖ పౌర్ణమికి పలువిధ ప్రత్యేకతలున్నాయి. విశాఖ నక్షత్రానికి కాంతిని వ్యాపింప చేసే వైశాఖి పర్వదినం నాడు సుబ్రహ్మణ్య స్వామి అవతారం ఎత్తి నట్లు చెపుతారు. బుద్ధుడు ఈరోజుననే పుట్టువునొందడం జరిగింది. బుద్ధుడు వైశాఖ పూర్ణిమ నాడే జన్మించింది, గౌతముడు బుద్ధుడు అయిందీ, నిర్యాణం చెందినదీ వైశాఖ పూర్ణిమ నాడే కావడం విశేషం. వైశాఖ పౌర్ణమి నాడు శివుడు శరభావతారం దాల్చాడు. ఈనాడే కూర్మజయంతిగా పేర్కొన బడింది. వైశాఖి పౌర్ణమి పర్వదినాన నదీస్నానం, దానధర్మాచరణ గావించడం పరిపాటి. ఈసందర్భంగా శనివారం నదీ స్నానం, దైవ దర్శనార్థం అధిక సంఖ్యాకులైన భక్తులు క్షేత్రానికి అరుదెంచారు. భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉద రం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, నదీ పురోహితులచే సంకల్పం, దానధ సత్కర్మలను ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాల ముందు బారులుతీరి నిలుచున్నారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద



మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధా నాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటే శ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాల యాలలో ఉదయం ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చ నలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, అశేష భక్తజనం ప్రత్యేక పూజాదికాలు చేయించి, మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా గిరి ప్రదక్షిణ మహోత్సవం

### వర్షాన్ని లెక్క చేయకుండా హుషారుగా సాగిన గిరి ప్రదక్షిణ

### అంజనాద్రి కొండలుగా పిలువబడుతున్న కొండగట్టు గుట్టలు

**కొడిమ్యాల మే 05 మే 05 (ప్రజామంటలు):** కొండగట్టు దిగువన శుక్రవారం కొండగట్టు గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని సురేష్ ఆత్మరాామ్ మహారాజ్, ఆధ్యాత్మిక వేత్త దెందుకూరి నరసింగరావు, హనుమాన్ దీక్షా పరులచే హనుమాన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ గిరి ప్రదక్షిణ మహోత్సవంలో సుమారు 500 స్వామి హనుమాన్ దీక్షాపరులు 100 మంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మారాం మహారాజ్ మాట్లాడుతూ.... సకల ఔషధాలకు నిలయమై, భక్తులను అనేక దురలవాట్ల బారి నుండి రక్షిస్తూ అంజనాద్రి కొండలుగా పిలువబడుతున్న కొండగట్టు గుట్టలు గిరి ప్రదక్షిణతో మార్మోగాయన్నారు.. ఇప్పటివరకు కొండగట్టుకు వచ్చిన భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ఆలయ క్షేత్రపాలకులు బేతాళ స్వామి వారిని దర్శించుకుని వెళ్లేవారని. అయితే కొంతమంది హనుమాన్ భక్తుల కోరిక మేరకు కొత్తగా అంజనాద్రి కొండ గిరి ప్రదక్షణకు శ్రీకారం చుట్టామన్నారు. అంజనాద్రి కొండ గిరిప్రదక్షిణలో భాగంగా దిగువ కొండగట్టు లో ప్రారంభం అయి దొంగలమర్రి, నాచుపల్లి కమాన్, జేఎన్టీయూ, డబ్బుతిమ్మయ్యపల్లి, రాంసాగర్, మద్దుట్ల, నూకపల్లి, రామన్నపేట, మాల్యాల ఎక్స్ రోడ్ నుండి తిరిగి కొండగట్టు చేరుకున్నారు. ఇప్పటివరకు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తరించే భక్తులు ఇకపై శ్రీ ఆంజనేయ స్వామి వారి అంజనాద్రి కొండల చుట్టూ గిరి ప్రదక్షిణ చేసి తరించనున్నారన్నారు.





హనుమాన్ దీక్షా పరులకు మద్దుట్ల గ్రామంలో భిక్ష ఏర్పాటు చేశారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎంతో హుషారుగా గిరి ప్రదక్షణ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పైడిపల్లి సతీష్ రావు, భూస గణేష్, వేముల మహేష్, అబ్బిడి శ్రీనివాస రెడ్డి, నాంపెల్లి మల్లేశం, సర్పంచులు గరిగంటి మల్లేశం మద్దుట్ల సర్పంచ్ మల్లమ్మ, నూకపల్లి ఉపసర్పంచ్ సురేష్, లింగా గౌడ్, పూడూర్ ఉపసర్పంచ్ లింగా రెడ్డి, అజయ్ రెడ్డి, బండ రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్. మ్యాకల మహేష్ పాల్గొన్నారు.







# వైభవంగా శ్రీవేణుగోపాస్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం, తులాభారం, దీపోత్సవము

### శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి పంచాహ్నిక

### బ్రహ్మోత్సవాలలో 5వ రోజు అష్టోత్తర శత కలశాభిషేకం తులాభారం దీపోత్సవం

**జగిత్యాల మే5(ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ వీధిలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి .ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్యకౌశిక నేతృత్వంలో ఐదవ రోజు శుక్రవారం ఉదయము5-00 సుప్రభాత సేవ కాలము, 6-8సేవాకాలం ,8-30 మూల విరాట్టుకు అష్టోత్తర శత కలశాభిషేకం చేశారు. శాత్తుమురయి,తీర్థ ప్రసాద వితరణ,9-12వరకు నిత్య హోమం పూర్ణాహుతి,12గం: అన్నదానం, తిరిగి సాయంత్రం 4-30ని: శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము, మూలవరులకు వివిధ రకాల పుష్పాలతో పూలంగి సేవ, అనంతరం తులాభారం, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు . 8-30ని: బలిహరణములు, తీర్థ ప్రసాద వితరణ ప్రతినిత్యం ఉదయం సాయంత్రం తులసి, పుష్ప, కుంకుమార్చనలు, గ్రహచార దోషములు, తొలగడానికి గ్రహ



జపాదులు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వైదిక క్రతువులు యజ్ఞాచార్యులు గోవర్ధనగిరి నవీన్ కుమారాచార్యులు , దెబ్బట శ్రీమన్నారాయణ చార్యులు, కాండూరి ఆచార్య వర్చీస్, పాంచ జన్య ఆచార్య, సభాపతి సూర్యనారాయణ శర్మ,నంబి రాంగోపాల్ ఆచార్యులు, సత్యనారా యణ ఆచార్యులు, పార్థసారథి ఆచార్యులు, నృసింహాచార్యులు, విష్ణువర్ధనాచార్యులు, చిలుక ముక్కు సృజనాచార్యులు తో పాటు జన్మంచి భరత్ శర్మ,గోవిందుల రాధ కృష్ణ, గోసంగారి అజయ్ శర్మ, గోసంగారి మహాదేవ్ శర్మ, పాలేపు వెంకటేశ్వర శర్మ, ,శుక్ల యజుర్వేదం వేద విద్యార్థులు శ్రీ రంగ వైభవాచారి,శ్రీ విష్ణుచరణఆచార్యులు, తిగుళ్ల విషు శర్మ ,పాలెపు చంద్ర శేఖర శర్మ, బండపెల్లి జగన్ శర్మ,జన్మంచి శంకర్ శర్మ, పాలేపు సాయి శర్మ,రుద్రాంగి అజిత్ శర్మ, రుద్రాంగి బానుమూర్తి శర్మ, కార్యక్రమంలో టీ వి సూర్యం, చాకుంట వేణు మాధవ రావు, బండపెల్లి చంద్ర శేఖర్ శర్మ, తౌటు రామచంద్రము, చిలుకమర్రి మురళి మనోహరాచారి, న్యాయవాది రేపల్లె హరికృష్ణ దంపతులతో పాటు న్యాయవాది బాశెట్టి జ్ఞాన ప్రకాష్,డా:రాజ గోపాల్ చారి, గీత సత్సంగ్ కార్యదర్శి పాంపాటి రవీందర్ దంపతులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణతో పాటు ఆశీర్వచనము చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణు గోపాల ఆచార్య నిత్య కార్యక్రమ ప్రాశస్త్యం ను వివరించారు.నంబి సత్యనారాయణ తులాభారం పద్యాలు పఠించగా రుద్రాంగి గోపాల కృష్ణ వాద్య సహకారం అందించారు.

### భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితివారిచే

# పేద యువతుల పెళ్ళిళ్ళకి రూపాయలు 22,000 ల ఆర్థిక చేయూత

**జగిత్యాల మే 5 (ప్రజా మంటలు):** జగిత్యాల పోచమ్మవాడకి చెందిన "నగూరి మహేష్ - రజిని"ల కూతురు "సింధూజ" మరియు స్థానిక జగిత్యాల వంజరివాడకి చెందిన "పొన్నం శ్రీనివాస్ - కళ" ల కూతురు "వరలక్ష్మి" అనే పేద యువతుల వివాహం నిశ్చయం అయ్యింది. కాని వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శివ వీధి మహిళా కిట్టి గ్రూప్ వారి సహకారంతో మరియు ఇతర భక్తుల సహకారంతో రూపాయలు 22,000 ల తో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన లిబంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు , 25కె జి ల బియ్యం తదితర వస్తు సామాగ్రిని ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, అర్వపేల్లి ఆనంద్, కొత్త ప్రతాప్, పిప్పరి ఆంజనేయులు, జొన్నల బద్రీనాథ్, అనంతుల అశోక్ కుమార్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ , శ్రీలత, వీణ , రజిత, విజయ, లక్ష్మి, సమత తదితరులు పాల్గొన్నారు.





## గోవిందారంలో గౌతమ బుద్ధుని జయంతి

**మేడిపల్లి మే 05 (ప్రజామంటలు):** గోవిందారంలో గౌతమ బుద్ధుని జయంతి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధుని పంచాశిలా సూత్రాలను, బుద్ధుని బోధనలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవిందారం ఎంపీటీసీ నెల్లూట్ల పూర్ణిమ ప్రభాకర్, అల్ ఇండియా అంబేద్కర్ సంఘం ముంబయి శాఖ అధ్యక్షుడు తలారి గంగాధర్, దాసరి భూచయ్య, పుర్రె నర్సయ్య, బిటుకు రావి తేజ, నెల్లూట్ల శ్రీనివాస్, ఆకుల కొండయ్య, బండి గంగరాజాం, తలారి సుమన్, దయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల శీనన్న జన్మదినం, అన్నదానం

**జనగామ మే 05 (ప్రజామంటలు):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు ప్రజా సేవకుడు ఉప్పల శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా జనగామ జిల్లా ఐ.వి.ఎఫ్. అధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో నిరాశ్రయులకు




అనాథలకు మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ.... ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు సామాజికవేత్త ప్రజా సేవకుడు ఉప్పల శీనన్న కరోనా కష్టకాలంలో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి బియ్యం కూరగాయలు నిత్య అన్నదానం కార్యక్రమాలు నిర్వహించి ఆకలి తీర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు సల్ల మహేష్, బింగి నరసింహులు, ఐవిఎఫ్ జనగామ జిల్లా ప్రతినిధులు తాడూరి సంతోష్ రాజ్, నర్సింగరావు చమ్మన్న నల మధు, ధన సాగర్, సాయి కిరణ్, కొత్తపల్లి సుధాకర్ ప్రకాష్, మంచాల హరీష్, తడకమల్ల నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

### పంపిణీ చేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల టౌన్ మే 06 (ప్రజామంటలు):** మెట్టుపల్లి పట్టణం పరిధిలోని 13 మంది సీఎం రిలీఫ్ ఫండ్ పథకం లబ్ధిదారులకు రూ. 3,04,000 విలువ చేసే చెక్కులను మరియు కళ్యాణ లక్ష్మి 22మంది రూ. 22,02,552 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈరోజు మెట్టుపల్లి లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజయ్



మాట్లాడుతూ నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హైదరాబాద్ జర్నలిస్టులకు ఇండ్లు/ ఇండ్ల స్థలాలను ఇవ్వండి

### మంత్రికి జర్నలిస్ట్ యూనియన్ వినతి

**సికింద్రాబాద్ మే 05 (ప్రజామంటలు):** అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇండ్లు, లేదా ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్.యూ.జే, టీడబ్ల్యూజేఎఫ్) బృందం శుక్రవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ను కలిసింది. రాష్ట్ర



వ్యాప్తంగా అన్ని జిల్లాలో జర్నలిస్టులకు ప్రభుత్వం స్థానికంగా ఇండ్ల స్థలాలను మంజూరు చేస్తుందని, హైదరాబాద్ లో కూడ ఇక్కడి జర్నలిస్టులకు ఇండ్ల, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇప్పటికే పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్, హెచ్యూజే సెక్రటరీ జగదీశ్, ట్రెజరర్ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగవాణి, ప్రశాంత్, రేణయ్య, కార్యదర్శి కె. నిరంజన్ పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## కెసిఆర్ వ్యాఖ్యలనే సుమోటోగా స్వీకరించి హైకోర్టులో కేసు నమోదు చేయాలి

### ఎమ్మెల్యేలా? దళితులను దోపిడీ చేసే రాబందులా..?

### రాగల్ల ఉపేందర్ మాదిగ

**జనగామ మే 05 (ప్రజామంటలు):** ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ఎమ్మెల్యేలా లేక అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న దళిత వర్గాలను దోపిడీ చేసే రాబందులా..? అవినీతి చెస్తే కన్న కొడుకునైనా ఉపేక్షించమన్న కేసీఆర్ దళిత బందులో అవినీతి చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటనీ, అవినీతి ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉన్నదని ప్రకటించి వాటి లిస్టును బహిర్గతం చేయకపోవడం అవినీతిని పెంచి పోషించడమేనని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో దళిత బంధు పథకంలో అవినీతి చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ఎం.ఎస్.పి. ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన నిరాహార దీక్షలు నేటితో నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు జనగామ మండల ఎంఎస్పి ఇన్చార్జ్ నిర్మల భాస్కర్ మాదిగ అధ్యక్షత వహించగా ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ.... దళిత బందులో జరిగిన అవినీతిలో ఎమ్మెల్యేలను మందలీయడమో, హెచ్చరించడమో పరిష్కారం కాదని ఎవరెవరు




ఎంత మొత్తంలో అవినీతి చేశారో వాటిని లెక్కలతో సహా బయట పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని అన్నారు. అది తెలుసుకోవాల్సిన ఆపూట కూలీ చేసుకొని బ్రతికే నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదల దగ్గర 2 నుంచి 3 లక్షలు వసూలు చేయడమంటే ఎంత దగాకు గురి చేస్తున్నారో అర్థమవుతున్నదని అన్నారు. కెసిఆర్ వ్యాఖ్యలనే సుమోటోగా స్వీకరించి హైకోర్టు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దళిత బందును అర్హులైన దళితులందరికీ అందజేయాలని రాజకీయ జోక్యాలు లేకుండా, పేదలను దోపిడీకి గురి చేయకుండా చూడాలని అన్నారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు ఎంత లంచం తీసుకున్నారో ఆ డబ్బులు తిరిగి లబ్ధిదారులకు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో దళిత పీడిత వర్గాలనేకం చేసి ఈ ప్రభుత్వం మీద ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, గువ్వల రవి మాదిగ, ఇరుగు కృష్ణమూర్తి మాదిగ, ఎంఆర్పిఎస్ జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ మాదిగ, ఎంఎస్పి తరిగొప్పుల నాయకులు చింతల ఆనందం విహెచ్పిఎస్ జిల్లా నాయకులు బిచ్చాల వంశీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తుర్కపల్లి శ్రీనివాస్, జోసెఫ్, మధు పరశురాములు, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తిరుగుబాటుతో దిగి వచ్చిన పాలకులు

### గ్రామ నడి బొడ్డుననే మండల కార్యాలయాలు

### గ్రామసభలో తీర్మాణం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

### సంతోషం వ్యక్తం చేసిన బుగ్గారం గ్రామస్థులు

**బుగ్గారం మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో నూతన మండలంగా ఏర్పడ్డ బుగ్గారంలో మండల కార్యాలయాల స్థల సేకరణ పట్ల జరిగిన రభసలో ప్రజా తిరుగుబాటుతో పాలకులు దిగి వచ్చారు. శుక్రవారం బుగ్గారం గ్రామపంచాయతీ ఆవరణలో అత్యవసర గ్రామసభ ఏర్పాటు చేసి పలు తీర్మాణాలు చేశారు. గ్రామ సర్పంచ్ మూల సుమలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ నడి బొడ్డున గల స్థలంలో మండల కార్యాలయాలు నిర్మించి, తగిన విధంగా రోడ్లు వెడల్పు చేయాలని తీర్మాణం చేశారు. గతంలో పోలీస్ స్టేషన్ కోసం చదును చేసిన స్థలంలోనే పోలీస్ స్టేషన్ నిర్మించాలని, బలిదేవర బోరుకు గల 16.35 ఎకరాల ప్రభుత్వ భూమి, సర్వే నం. 704 లో గల 70 ఎకరాల ప్రభుత్వ భూములను చదును చేయించి భవిష్యత్ కార్యాలయాల నిర్మాణాలకు, ఇతర ప్రజా అవసరాల కోసం, విద్య - వైద్యం భవనాల కోసం ఉపయోగించాలని తీర్మాణం చేశారు. గ్రామంలో గల ఇతర ప్రభుత్వ భూములను, గ్రామపంచాయతీ కి సంబంధించిన ఇతర భూములను అన్నింటినీ గుర్తించి హద్దులు నిర్ణయించాలని, ఆస్థలాలలో గ్రామపంచాయతీ స్థిరాస్తిగా బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.



ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు, వార్డ్ సభ్యులు నక్క జితేందర్,



పొన్నం శంకర్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, విద్యా కమిటీ ఛైర్మన్లు మూల శ్రీనివాస్ గౌడ్, పెద్దనవేని శంకర్, గ్రామశాఖ బిఆర్ ఎస్ అధ్యక్షులు పొన్నం సత్తయ్య, మాజీ అధ్యక్షులు దసర్థి పూర్ణచందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు వీరమల్ల సందీప్, బిజెపి నాయకులు సుంకం ప్రశాంత్, కప్పల మల్లేష్, సాన తిరుపతి, మాజీ సర్పంచ్ కేతి లచ్చయ్య, మాజీ ఎంపిటిసి నగునూరి చిన్న రామాగౌడ్, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మే 8న తెలంగాణకు వస్తున్న ప్రియాంక గాంధీ

### గాంధీ భవన్‌లో సన్నాహక సమావేశం

### ఎన్ఆర్ఐ బాధిత కుటుంబాలను తరలిస్తానన్న డా. షేక్ చాంద్ పాషా

**హైదరాబాద్ మే 05 (ప్రజామంటలు):** మే 8న, సోమవారం ప్రియాంక గాంధీ, మొట్టమొదటి సారి తెలంగాణ కు వస్తున్న



సందర్భంలో గాంధీ భవన్ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ ఇంఛార్జి మానిక్ ఠాకుర్ తో, ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు డా. వినోద్ కుమార్, ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా ఇతర సంఘ నాయకులు మరియు కన్వీనర్లు పాల్గొన్నారు. సన్నాహక సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించారు. ప్రియాంక గాంధీ సందర్భంలో భారీ ఎత్తున నిర్యుద్యోగ యువకులను సభకు తరలించాలని ఆదేశించారు. ప్రియాంక గాంధీ యువకులను ఉద్దేశించి యువగర్జన పేరుతో పోస్టర్ ఆవిష్కరించారు.

ఆ సభలో యూత్ డిక్లరేషన్ చేస్తారని తెలంగాణ సమాజానికి మెరుగైన పరిపాలన రావాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా మారి, ఉద్యోగులకు మోసం చేస్తున్న అంశాన్ని, యువత దృష్టి లోకి తీసుకెళ్ళి వారిని కాంగ్రెస్ పార్టీ వేస్తే వారికి ఉద్యోగులు వస్తాయి అని ప్రతి ఉక్క నాయకులు, కార్యకర్తలు వారిని తెలపాలని



సూచించారు.

ఎన్ఆర్ఐ డిక్లరేషన్ ఈ అంశాల మీద మాట్లాడాలని ఎన్ఆర్ఐ అధ్యక్షులు డా. వినోద్ కుమార్, ను డా. షేక్ చాంద్ పాషా కోరారు. ఎంఎల్సి టి. జీవన్ రెడ్డి నాయకత్వములో అన్ని జిల్లాలకు ఈ యుక్క విషయాన్ని తీసుకువెళ్లి ఎన్ఆర్ఐ బాధిత కుటుంబాలను, ఈ సభకు తరలించి సభను విజయవంతం చేస్తామని డా. షేక్ చాంద్ పాషా తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల తనిఖీ

**జనగామ మే 05 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో నిర్వహించబడుచున్న ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి జనగామ జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. నేటి నుండి జిల్లాలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రైతులను వినియోగించుకోవాలని అన్నారు కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామని రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయుటకు అనునిత్యం సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయుచున్నామని అన్నారు, లింగాల గణపురం మండలం, కిష్టాజి గూడెం, కుందారం గ్రామాలలో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, తనిఖీ చేశారు ఈ సందర్భంగా నర్సరీలో డిమాండ్ కనుగొనంగ మొక్కలను సిద్ధం చేయాలని నర్సరీల యొక్క మెయింటెనెన్స్ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించబడే పనులలో కూలీల సంఖ్య పెంచి లేబర్ టర్నో ఓవర్ నమోదు చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించబడే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ కార్యదర్శులు క్రమం తప్పకుండా తనిఖీలు చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి ప్రతిరోజు సజావుగా ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు ప్రత్యేక అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, జడ్పీ సీఈఓ వసంత డిసిఎస్ రోజా రాణి, డిఏఓ వినోద్ కుమార్, డిసిఓ కిరణ్ కుమార్, డిఎం సంధ్యారాణి, సంబంధిత విభాగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత అవగాహన

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** ఈ నెల 01-05-2023 నుండి 07-05-2023 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా, జగిత్యాల సర్కిల్ కార్యాలయం పరిధిలో ఈ రోజు వి కె.బి. ఫంక్షన్ హాల్ లో కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సి. ప్రభాకర్, చీఫ్ జనరల్ మేనేజర్, ఎఫ్ ఆర్ డి, వరంగల్ హాజరు అయి, జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు, రైతులు, సిబ్బంది అందరు విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కరపత్రంలోని సూచనలు తప్పని సరిగా అనుసరించి ప్రమాదాలను నివారించాలని కోరారు. స్టార్ రేటింగ్ కలిగిన నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడి విద్యుత్ బిల్ లు తగ్గించుకొని, అవసరమున్నప్పుడే లైట్ లు, ఫ్యాన్ లు వాడి, విద్యుత్ ను పొదుపు చేస్తూ దేశ ప్రగతి కి తోడ్పాడాలని కోరారు. అలాగే సిబ్బంది చేత విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జి. సత్యనారాయణ, ఎస్ఈ, ఎస్ఏఓ, జిల్లాలోని డిఈ లు, ఏడిఈ లు, ఏఈ లు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.






## బీసీల సమస్యలు పరిష్కరించాలి

### బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పాల్గొన్నారు. ప్రకాష్ మాట్లాడుతూ బీసీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, పెండింగులో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు రెఅంబేర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టళ్ల స్వంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా బీసీ విద్యార్థుల స్కూల్ స్థాయి మరియు కళాశాల స్థాయి మెస్ చార్జీలు పెంచాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శనాగొండ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు నారోజు రాకేష్, మహిళ సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ ఉపాధ్యక్షురాలు సంతోషి, జ్యోతి, దుంపట మురళి , ఎడ్ల మల్లేశం, బియ్యాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టి.బి. కి మందులు వాడుతున్నారా?

### భోజనం చేసిన తరువాతే టి.బి. మందులు వేసుకోవాలి

### పౌష్టిక ఆహారం కొరకు కేంద్ర ప్రభుత్వ సాయం రూ. 3 వేలు

### టి.బి. సూపర్ వైజర్ జయప్రకాష్

**రాజోలి మే 05 (ప్రజామంటలు):** రాజోలి మండలం లో ఉన్న క్షయ వ్యాధి రోగుల ఇళ్ళను టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన టిబి రోగులతో



మాట్లాడుతూ టిబి మందులను ఎలా వాడుతున్నారు అని వారిని అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి సమాధానం రాబట్టారు. వారు ఇచ్చిన సమాధానం తో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతీ టిబి రోగి క్రమం తప్పకుండా టిబి మందులను వాడాలని అప్పుడే వారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. మందులను భోజనం చేసిన తరువాతనే టిబి మందులు వేసుకోవాలని అని ఆయన అన్నారు.పరికడుపున, తినకుండా మందులు వేసుకొరాదని వారికి చెప్పారు. మందులతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ చెప్పారు. టి.బి. వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. 6 నెలల వరకు టిబి మందులను వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గుతుందని ఆయన అన్నారు. పౌష్టిక ఆహారం కొరకు ప్రభుత్వం ప్రతి నెల 500 రూపాయలు చొప్పున 6 నెలల వరకు 3 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన వివరించారు.



### సంవత్సరీక కార్యక్రమానికి

## హాజరైన తీన్మార్ మల్లన్న టీం

**కరీంనగర్ మే 05 (ప్రజామంటలు):** రాష్ట్ర కమిటీ సభ్యులు తానం రామన్ కుమార్ మామ అభిషేక్ భార్య పెండ్యాల వీణ (28) కరీంనగర్ నగునూర్ గ్రామంలో గత సంవత్సరం ఆకస్మికంగా చనిపోయారు. శుక్రవారం సంవత్స రీక కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా టీం సభ్యులతో కలిసి హాజరై మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత లిబ్రేషన్ ఫ్రెండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శరత్ కుమార్, మండలాల అధ్యక్షులు నాగని శ్రీనివాస్, మధు, మోహన్, టీం సభ్యులు నాగరాజు, శ్రీకాంత్ తో పాటు నగునూర్ వార్డ్ మెంబెర్ హాజరైనారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్

**మహాదేవపూర్ మే 05 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ రఘువరన్



అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య రైతులతో మాట్లాడుతూ.... వడ్ల కొనుగోలు కేంద్రం నుండి రైతుల ధాన్యాన్ని త్వరగా పంపించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు వీరితో పిఏసిఎస్ సీఈవో రాజబాబు మరియు సిబ్బంది ఉన్నారు.

### గంజాయి అమ్ముతూ

## పట్టుబడిన బీహార్ యువకుడు, అరెస్ట్

**మెట్‌పల్లి, మే 05 (ప్రజామంటలు):** పట్టణంలో గంజాయి అమ్ముతూ పట్టు బడిన బీహార్‌కి చెందిన యువకుడి అరెస్ట్. వివరాల్లోకి వెళితే గత కొన్నిరోజుల క్రితం బీహార్ నుండి కూలి పనిచేసుకోన్వడానికి మెట్ పల్లి పట్టణానికి వచ్చిన



సుమిత్ కుమార్ (తండ్రి) విష్ణుదేవ్ ముఖియ, 20 సం. జివచ్ఛ్వార్ (గ్రామం), ప్రతాప్గంజ్ (తాలూకా), సుపాల్ (జిల్లా), బీహార్ రాష్ట్రము అనే యువకుడు కూలి పనులు చేయడం ద్వార వచ్చే డబ్బులు అతని జల్సాలకి సరిపోకపోవడంతో నసులభమైన పద్దతిలో, అధిక డబ్బు సంపాదించాలని అనుకుని నిజామాబాదు కి చెందినా గుర్తుతెలియని వ్యక్తి ద్వార తక్కువ ధరకు కొని మెట్పల్లి లోని కొంతమంది యువకులకి అదిక ధరకి అమ్మి వచ్చిన డబ్బులని అతని అవసరాలకి మరియు జల్సాలకి ఖర్చుచేసేవాడు. ఇదే క్రమం లో తేది:05-05-2023 నాడు అందాజ 14:00 గంటలకి నిందితుడు మెట్పల్లి అగ్రికల్చర్ మార్కెట్‌లో గంజాయి సరఫరా చేస్తున్నాడనే పక్క సమా చారంతో మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.లక్ష్మినారాయణ మరియు ఎస్ఐ జి. శ్యాంరాజ్ వారి సిబ్బందితో కలిసి నిందితుడుని పట్టుకొని అతని వద్ద నుండి 550 గ్రాముల గంజాయిని సీజ్ చేసి అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించ నైనది మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రజా ఆశీర్వాద సభ సాక్షిగా

## మంత్రి కేటీఆర్ ప్రకటన

**ఎర్రబెల్లి గ్రామాన్ని తిరిగి భీమదేవరపల్లి మండలంలో కలపండి**

**హర్షం వ్యక్తం చేసిన పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు**

**భీమదేవరపల్లి / వేలేరు మే 05 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామాన్ని తిరిగి భీమదేవరపల్లి మండలంలో కలిపేలా చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభ సాక్షిగా మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో ఎర్రబెల్లి పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వనిత రాజ్ కుమార్ మాట్లాడుతూ



ప్రజాభిప్రాయం మేరకు ఎర్రబెల్లిని తిరిగి పాత మండలంలో కలిపేందుకు అధికారులను కేటీఆర్ ఆదేశించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఉపసర్పంచ్ అల్లం సతీష్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి భీమదేవరపల్లి లో ఉండి అన్ని రకాల పనులకు సులువుగా ఉండేదని వేలేరు మండలంలో కలపడం చేత ఎన్నో వ్యయ ప్రయాసలు ప్రజలు భరించాల్సి వచ్చిందని ప్రజల అభ్యర్థన గమనించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్, జడ్పీ చైర్మన్ సుధీర్, జడ్పీటీసి వంగ రవి, ఎంపీపీ అన్ని తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలక భాస్కర్, సతీష్, రజనీకాంత్, సంజీవ్, రవీందర్, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

**ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతు పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత్వం. విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ లో తెలంగాణ విజయం. తెలంగాణలో రైతుల జీవన విధానంలో మార్పు. 24 గంటల నాణ్యమైన కరెంట్ తో రైతులు వ్యవసాయం,అనుబంధ రంగాల లో విజయం సాధిస్తున్నారు. రైతు ఏ కారణంతో మరణించిన రైతు భీమా ద్వారా 5 లక్షల పరిహారం కుటుంబానికి కొండంత భరోసా. గతంలో నియోజకవర్గం లో 23 వేల ఎకరాలలో సాగు చేస్తే నేడు 64 ఎకరాలలో సాగు. ముఖ్యమంత్రి పని తీరుకు నిదర్శనం. జగిత్యాల నియోజకవర్గంలో మిషన్ కాకతీయ లో 172 చెరువులు భాగు చేసుకున్నాం. దేశంలో వరి ధాన్యం దిగుబడిలో అగ్రస్థానంలో తెలంగాణ. ప్రతి పక్ష నాయకుల అసత్య ప్రచారాలు నమ్మవద్దు... వారు అధికారంలో ఉన్నపుడు రైతులకు ఏం చేశారో చెప్పాలి. జగిత్యాల నియోజకవర్గంలో 480 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు. గత సంవత్సరం 20 కోట్ల వరకు కమిషన్ ద్వారా సొసైటీ, మేప్మా, సర్ఫ్ ఆదాయం



పొందాయి.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ నక్కల రాధా రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్, కూతురు రాజేష్, మాజీ జెడ్పీటిసి ఎల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు గిరి, ఉపాధ్యక్షులు ఏనుగుల రాజు, అడ్వకేట్ లు ఎర్ర నర్సయ్య, రామిడి జగన్, నాయకులు చిత్తారి రమేష్, సాగర్, మల్లయ్య, పాపయ్య, శేఖర్, రాజు, నీలి గంగాధర్, సాగర్, మెప్మా రజిత, లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మే 8న హైదరాబాద్‌లో నిరుద్యోగ జంగ్ సైరన్

## విజయవంతం చేయాలి

**జనగామ మే 05 (ప్రజామంటలు):** నిరుద్యోగ జంగ్ సైరన్ సభ, సరూర్ నగర్ గ్రౌండ్ లో మే 8న జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పిసిసి సభ్యులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడో కార్యక్రమానికి అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై, పేపర్ లీక్ లకు నిరసనగా నిరుద్యోగ జంగ్ సైరన్ సభ ఏర్పాటు చేశారని, సరూర్ నగర్ గ్రౌండ్ లో మే 8న జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా ప్రియాంక గాంధీ వస్తున్నారని అన్నారు. ప్రతిగ్రామం నుంచి భారీగా జనసమీకరణం చేసి, సభను విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధంగా ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగులకు భృతి ఇస్తా మంటూ 2018 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని,వారు చెప్పిన ప్రకారం ఈ 51 నెలలకుగాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60 లక్షల నిరు ద్యోగభృతి ఈ ప్రభుత్వం బాకీ ఉందని అన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలి వ్వాలని



డిమాండ్ చేశారు.

తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలెందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ ,సుంకరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య గౌడ్, ఆలేటి సిద్దిరాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి,జాయ మల్లేశం, బోరెల్లి సిద్ధులు, లింగాల రాజేందర్ రెడ్డి, పిడుగు సుదర్శన్, తమ్మడపల్లి గ్రామ నాయకులు మూల రాజిరెడ్డి, పసరమడ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ, సుదగాని కృష్ణ, కామిడి జీవన్ రెడ్డి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, చల్లా నర్సింహారెడ్డి, వేలాద్రి అంజి రెడ్డి, సూర్ణ శ్రీకాంత్, జంగని రవి పాల్గొన్నారు.

## రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

**సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలోనే రైతు రాజ్యం**

**మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దయాకర్ రావు**

**పాలకుర్తి మే 05 (ప్రజామంటలు):** రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వమే అండగా ఉంటుందని, సిఎం కెసిఆర్ ఆధ్వర్యం లోనే రైతు రాజ్యం వచ్చిందని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తిలో రైతు సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ‰"%. ప్రభుత్వానికి భారమైనా, రైతుల కోసమే సిఎం కెసిఆర్ ఒకవైపు ధాన్యం, మరోవైపు మక్కలను కోనుగోలు చేస్తున్నారన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే, రైతులు నిండా మునుగుతుంటే, అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10వేల పరిహారాన్ని ప్రకటించారని తెలిపారు. చివరకు ధాన్యం తడిపోయి మొలకెత్తుతుంటే, దాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. మక్కలను పంటలుగా వేయవద్దని చెప్పినా, రైతులు వేశారని, అయితే, రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న కెసిఆర్, మక్కలను కొనుగోలు చేస్తామని మద్దతు ధర ప్రటించే సరికి, ప్రైవేటు వ్యాపారులు కూడా మక్కలకు రేటు పెంచారని చెప్పారు.



ఇలా రైతుల కోసం ఎన్నో విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని రైతుల ధాన్యం కొనుగోలు తరహాలోనే, మక్కల కొనుగోలు కూడా జరగుతుందని, రైతులు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వం సూచనల మేరకు మక్కలు కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశామని ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, డిసిఎస్ఓ రోజా రాణి, డిసిఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిఎం సంధ్యారాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే

## విద్యలో మూఢత్వం పెంచడమే

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**

**జనగామ మే 05 (ప్రజామంటలు):** నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కమిటీ సమావేశాలకు జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం హాజరై జిల్లా కార్యక్రమాల రిపోర్ట్ ప్రవేశపెట్టారు. అనంతరం మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు స్కూల్ లు అడ్మిషన్ పేరుతో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు అని మండి పడ్డారు ... కొన్ని కార్పొరేట్ స్కూల్ లు రినివల్ పేరుతో వసూలు చేస్తున్నారు. అని విద్యా హక్కు చట్టం పకడ్బందీ అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అవుతున్నారన్నారు. విద్యా హక్కు చట్టం 2009 ద్వారా ప్రతి స్కూల్లో ఫీజుల పట్టిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చూపని ఎడల ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు అదే విధంగా సిబిఎస్ఇ పదవ తరగతి పాఠాలు నుండి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే విద్యలో మూఢనమ్మకాలు పెంచడం అని ఎస్.ఎఫ్.ఐ. అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. విద్యా రంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బిజెపి దాడి చేస్తుందని మొన్న 12 వ తరగతి పాఠాలు తొలగించిన ఎన్.సి.ఇ.ఆర్.టి. ఈ దేశంలో సైన్స్ విద్యకు, దేశ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు అని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. దేశంలో విద్యను మూఢత్వం లోకి నెట్టి విద్యలో



కషాయికరణ పెంచే ప్రయత్నం జరుగుతుంది.

జాతీయోద్యమ వీరులు, హిందు, ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య లాంటి సబెక్టులు తొలగించడం, డార్విన్ సిద్ధాంతం తొలగించడం లాంటి చర్యలు వల్లన ఈ దేశ విద్యార్థులు సైన్స్ పాఠ్యాంశాలను మళ్ళీ పాత పద్దతిలో విశ్వాసాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మళ్ళీ తప్పకుండా డార్విన్ పాఠాన్ని పునరుద్దరణ చేయాలని ధర్మభిక్షం కోరారు "సైన్స్, చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ లేదు" తొలగిస్తున్న పాఠాలను మళ్ళీ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఆర్ఎస్ఎస్ ఈ దేశ చరిత్రను, పాఠ్యాంశాలు మార్చి తన భావజాలాన్ని తీసుకుని రావడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

## జగిత్యాల విజయపురి కాలనీలో దారుణం

**తల్లి రూ. 2 వేల పెన్షన్ కోసం అన్నదమ్ముల కొట్లాట**

**ఆపేందుకు వెళ్లిన బావ సయ్యద్ నయీమ్ తలకు గాయమై మృతి**

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని విజయపురి కాలనీలో శుక్రవారం పట్టపగలు హయాత్, తాజ్ అనే ఇద్దరు అన్నదమ్ముల మధ్య పెన్షన్ కోసం గొడవ జరగగా ఘర్షణ ఆపడానికి వెళ్లిన బావ సయ్యద్ నయీమ్ కిందపడి తలకు తీవ్ర గాయమై మృతి చెందాడు. మధ్యలో బావ గొడవ ఆపడానికి వెళ్లగా బామ్మర్ది హయత్ తోపులాట మధ్యలో గోడ బేస్మెంట్ రాయి తలిగి అక్కడికక్కడే బావ సయ్యద్ నయూమ్ మృతి చెందాడు.

తల్లి వజీర్ బీ రెండు వేల పెన్షన్ కోసం కొట్లాటలో ఈ ఘర్షణ జరిగింది.



### సాయిబాబా ఆలయంలో అన్నదానం కొరకు

## లక్ష రూపాయలు విరాళం

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్**

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** పట్టణంలో పౌర్ణమి పర్వదినం రోజున శ్రీ సాయి బాబా ఆలయంలో అన్నదానం కొరకు ట్రస్ట్ కి గొల్లపల్లి రాజా గౌడ్ సుశీల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్క లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. అనంతరం సకుటుంబంతో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. పాల్గొన్న మాధవి లత, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మారం కైలాసం, నాగుల కిషన్ తదితరులు

### హనుమాన్ చాలీసా

## పారాయణంతో బిజెపి నిరసన

**భగ్నం చేసిన పోలీసులు**

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి.సంజయ్ పిలుపు మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఇంద్రా భవన్ ముందు శాంతియుతంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. భోగ శ్రావణి మాట్లాడుతూ..... బీజేపీ నాయకులు శాంతియుతంగా హనుమాన్ చాలీసా



పారాయణం చేస్తుంటే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మా నాయకుల దీక్ష భంగం కలిగించి అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాటక ఎలక్షన్ లో వారి మ్యానిఫెస్టోలో భజరంగ్దళ్ సంస్థ పై నిషేధం విధిస్తాం అని పెట్టారు. దానికి నిరసనగా కాంగ్రెస్ నాయకుల జిల్లా కార్యాలయల ముందు హనుమాన్ చాలిసా పఠనం చేసి కాంగ్రెస్ వారికి ఆ దేవుడు కనువిప్పు కలిగించాలి. అలాగే ప్రజలు అర్థం చేసుకోవాలి హిందూ సంస్కృతి సంప్రదాయాలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పే సంస్థ భజరంగ్ దళ్, అలాంటి సంస్థ ను నిషేధించడం అంటే హిందువుల ను నిషేధించడం, కాంగ్రెస్ వాళ్లు ఇప్పటికైనా మీ మ్యానిఫెస్టోలో మార్పులు చేసుకోవాలి అని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాంబారి ప్రభాకర్, సునీత, డా. శైలేందేర్ రెడ్డి, సురభి.నవీన్ పన్నాల తిరుపతి, వీరబత్తిని అనిల్, నలువాల తిరుపతి, వరుణ్, ఆముద రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ శుభమస్తు ఫంక్షన్ హాల్లో కరాటే వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కరాటే



ఆత్మరక్షణ కోసం, శారీరక దృఢత్వం చాలా ఉపయోగం. కరాటే తో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరిగి విద్యల సైతం రాణించే అవకాశం ఉంది. బాల సధన్ లో ఉండే అనాధ పిల్లలకు కోచింగ్ అవకాశం కల్పించే విధంగా అధికారులు, కోచింగ్ అభ్యర్థులు చొరవ చూపాలని అవసరం అయిన సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, జిల్లా క్రీడల అధికారి డాక్టర్ నరేష్, కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ జుంబర్తి రాజకుమార్ ఏఎంసి చైర్మన్ నక్కల రాధా రవీందర్ రెడ్డి, ఎఫ్సిఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్, విద్యార్థి విభాగం అధ్యక్షులు యం.ఏ. ఆరిఫ్, భూమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొడిశాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**సైదాపూర్ మే 05 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల ంలోని గుడిశాల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సర్పంచ్ చింత లతా కుమార్



అన్నారు. శుక్రవారం సైదాపూర్ మండలంలోని గుడిశాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు బత్తుల తిరుపతి, గౌరవ అధ్యక్షులు జునోతుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ చింతా లతా కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ లత మాట్లాడుతూ.... భారతదేశంలో రిజర్వేషన్లు రావడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని ఆయన రాసిన రాజ్యాంగం తోనే తనకు సర్పంచ్ పదవి వచ్చిందని కొనియాడా,రు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులక్క, బిజెపి సీనియర్ నాయకులు జొన్నకు సురేందర్ రెడ్డి, అంబేద్కర్ ఆవిష్కరణ కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పారపు గోపి, కార్యదర్శులు తూముల బిక్షపతి, భక్తుల కుమార్, మాజీ సర్పంచ్లు పోగు రమేష్, జిల్లా తుల రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణపై బీఎస్పీ అధినేత్రి

# మాయావతి తన వైఖరి చెప్పాలి

#### మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్

**సికింద్రాబాద్ మే 05 (ప్రజామంటలు):** ఈనెల 7న హైదరాబాద్ లో జరగనున్న తెలంగాణ భరోస సభకు వస్తున్న బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల తమ స్పష్టమైన వైఖరిని




తెలపాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం.ఎస్.ఎఫ్) జాతీయ అద్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్శీగుట్ట లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల విధానంతో ఎస్సీలలోని మెజార్టీ జనాభా కలిగినటువంటి కులాలకు అన్యాయం జరుగుతుంటే సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ డిమాండ్ పట్ల ఎస్సీల పార్టీ, బహుజనుల పార్టీ అని చెప్పుకునే బీఎస్పీ వర్గీకరణపై తమ స్పష్టమైన వైఖరిని చెప్పకపోవడం సరికాదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 29 ఏండ్లుగా సుదీర్ఘ ఉద్యమం నడుస్తుందన్నారు.

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లు ఇలా అన్ని పార్టీలు వర్గీకరణ జరగాల్సిందేనని తమ అభిప్రాయాన్ని చెబుతుంటే బీఎస్పీ మాత్రం ఎటూ చెప్పలేక నాన్చుడు దోరణితో వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ సభలోనే మాయావతి వర్గీకరణపై తన నిర్ణయాన్ని బాహాటంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని ఏ పార్టీకి మాదిగలు ఓటు వేయడం గాని మద్దతివ్వడం గాని చేయరని అన్నారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, కన్వీనర్ గణేశ్, సికింద్రాబాద్ కో ఆర్డినేటర్ దప్పు మల్లికార్జున్, సూరారం సుజాత, రాజశేఖర్, అజయ్, బలరాం పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

#### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**జగిత్యాల మే 05 (ప్రజామంటలు):** ఆరుగాలం శ్రమించి పంటలను పండించిన రైతులను అకాల వర్షాలు అడ్డంగా ముంచాయని



సకాలంలో ధాన్యాన్ని కొనని ప్రభుత్వ నిర్లక్ష్యము తోనే ఇలా జరిగిందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జనసేన జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ బెక్కం జనార్దన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల నియోజకవర్గములోని రాయికల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంట నష్టపోయిన రైతులను కలిసి నష్ట అంచనాపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ.... రైతులు ఎన్ని వ్యయప్రయసాలకు ఓర్చి పంటలను పండిస్తున్నార న్నారు. ప్రభుత్వం కొన్నిచోట్లనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో మిగతా ప్రాంతాల్లోని రైతులు ఎప్పుడు ధాన్యం కొంటుందోనని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోశారన్నారు. కానీ అన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక, ఉన్న చోట్ల త్వరితగతిన కొనుగోళ్లు జరుపక అకాల వర్షాలతో రైతులు నిండామునిగారన్నారు.

తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఇందులో తేమశాతాన్ని పరిగణలోకి తీసుకొరాదని జనార్దన్ డిమాండ్ చేశారు. రైతుల పక్షాన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మేమందరం అండగా ఉంటామని ప్రభుత్వం కొనుగోలు చేసేవరకు తమ మద్దతు ఉంటుందని జనార్దన్ పేర్కొన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ జగిత్యాల నాయకులు రామ్, రాయికల్ జనసేన శ్రేణులు మల్లిఖార్జున్, పవన్, రాకేష్, శ్రీకాంత్, బాబు, శివ కుమార్, రాజేష్ తోపాటు పలువురు ఉన్నారు.

# రామబాణం ..పాతచింతకాయ పచ్చడి



మ్యాచో హీరో గోపీచంద్, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీవాస్ దర్శకత్వంలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ సినిమా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రామబాణం కథ గురించి చెప్పాలంటే.. విలువలు, నియమాలు పద్దతులతో బ్రతికే ఒక అందమైన ఉమ్మడి కుటుంబం. ఆ కుటుంబాన్ని విలన్ డిస్టర్బ్ చేస్తాడు. అప్పుడు హీరో ఏం చేస్తాడు? విలన్స్‌ని ఎలా ఆట కట్టిస్తాడు అనేది మిగతా కథ. నిజానికి ఇది పాతచింతకాయ పచ్చడి కథే. గత కొన్నేళ్లుగా చాలా మంది దర్శకులు వాడేసిన మాస్ కమర్షియల్ స్టబెక్టు. ఇప్పుడు శ్రీవాస్ కూడా ఇదే కథతో ఆడియెన్సుని మెప్పించే ప్రయత్నం చేశారు. నిజానికి శ్రీవాస్, గోపిచంద్ కాంబోపై మంచి అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన లక్ష్యం, లౌక్యం మంచి సక్సెస్ అయ్యాయి. అందుకే రామబాణం పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఒక సారి వర్క్ అవుట్ అయిన ఫార్ములా, కథ, కథనాలని మళ్ళీ రిపీట్ చేస్తే ఇలాగే ఉంటుంది. దర్శకుడు శ్రీవాస్ రెండు దశాబ్దాల క్రితం హిట్ స్టబెక్టునే మళ్ళీ రిపీట్ చేశాడు. రామబాణం అలాంటి సినిమానే అని ప్రేక్షకుల అభిప్రాయపడుతున్నారు. కాకపోతే కొన్ని కామెడీ సీన్స్ అక్కడక్కడా పర్లేదు అనిపించిందట. ఇక హీరోయిన్ తో కెమిస్ట్రీ కూడా అంతంత మాత్రమేనని, గోపీచంద్ యాక్షన్ ఎపిసోడ్స్, మాస్ వన్ లైనర్స్ పరవాలేదనిపించాయని, కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు నిరాశ తప్పదం టున్నారు. దర్శకుడు శ్రీవాస్ మరోసారి ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయారన్నది ఆడియన్స్ అభిప్రాయంగా ఉంది. జగపతిబాబు, కుష్బూ, నాజర్, అలీ, వెన్నెల కిషోర్, సచిన్ ఖేడేకర్, సప్తగిరి వంటి భారీ స్టార్ క్యాస్ట్ ఈ చిత్రంలో ఉన్నా..వారిని పూర్తి స్థాయిలో దర్శకుడు వాడుకోలేదంటు న్నారు. మొత్తంగా రామబాణం గురితప్పింది మాట వినిపిస్తోంది. సినిమా చూసిన వారు ట్విట్టర్ వేదికగా తమ అభిప్రాయాలను షేర్ చేస్తున్నారు.

### అకాలం (కవిత)

పుస్తెలు కుదువపెట్టి తెచ్చిన సొమ్ముతో
విత్తనాలు తెచ్చి ధరణి పై విత్తితే
నకిలీ విత్తనాల మోసాలాయే
మద్దతు ధరలు లేకపోయే
దళారుల దందాలయే
ఆరు నెలలలో అప్పు తీర్చి ఆశతో
అకాలం వర్షం వచ్చి ఆగమై పాయే
తినడానికి తిండి లేకపోయే
చేతికందే పంట నీటిపాలాయే
రైతన్న రెక్కల కష్టం నేలపాలాయే
మిత్తిలేమో భారమాయె
రైతన్న ఆత్మహత్యలు అధికమాయే



- అంబాల శివనాథ్ గౌడ్,
జరసం కోశాధికారి,
జనగామజి
చరవాణి : 9959157898

# పవన్ జోడీగా



స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తున్న కొత్త సినిమా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతున్నది. ఇటీవల ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ముంబైలో ప్రారంభమైంది. పవన్ కల్యాణ్ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమాలో నాయికగా ప్రియాంక మోహన్ ఎంపికైందని ఇప్పటికే వార్తలు రాగా తాజాగా చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. 'గ్యాంగ్ లీడర్', 'శ్రీకారం' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది ప్రియాంక. ముంబైలో ఈ నెలాఖరు వరకు షూటింగ్ చేయబోతున్నారు. ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్సులతో పాటు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : రవి కె చంద్రన్, సంగీతం : తమన్.




# మాస్ డైరెక్టర్‌తో సాయిధరమ్ తేజ్ యాక్షన్ మూవీ..

ఇండస్ట్రీలో ప్రతీ హీరోకు మాస్ ఫాలోయింగ్ ఉండాలని ఎంతో ఆరాటపడుతుంటారు. ఎందుకంటే ఎంత కంటెంట్ సినిమాలు చేసిన మాస్ ఆడియెన్స్ సపోర్ట్ లేకపోతే అవి కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించలేకపోతాయి. అంతేకాకుండా మాస్ సినిమాలే హీరోలను స్టార్లను చేస్తాయి. దశాబ్దాల సినిమా చరిత్రను చూసుకున్న మాస్ సినిమాలే హీరోలను స్టార్‌లను చేశాయి. కాగా తొమ్మిదేళ్లకు పైగా ఇండస్ట్రీలో ఉంటున్న కమర్షియల్ హీరో స్టేటస్ తెచ్చుకోలేకపోతున్నాడు మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్. మాస్ కటౌట్, మంచి డైలాగ్ టైమింగ్, యాక్షన్ కూడా ఇరగదీస్తాడు అయినా కానీ మాస్ హీరో స్టేటస్ దక్కించుకోలేకపోయాడు ఈ మెగా మేనల్లుడు. 'రేయ్' సినిమాతో తొలిసారి కెమెరా ముందుకు వచ్చినా.. మొదటి సారి స్క్రీన్‌పై కనిపించింది మాత్రం 'పిల్లా నువ్వులేని జీవితం'తోనే. తొలి సినిమాతోనే రూ.10 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి తేజ్ తిరుగులేని విజయాన్నందుకున్నాడు. ఆ తర్వాత 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్', 'సుప్రీమ్' వంటి బ్యాక్ టు బ్యాక్ హిట్లతో యమ క్రేజ్ తెచ్చుకున్నాడు. అప్పట్లో తేజ్ స్పీడ్ చూసి.. చిరు, పవన్ తర్వాత మెగా ఫ్యామిలీలో ఆ స్థాయి నటుడు తేజ్ అవుతాడని అందరూ భావించారు. కట్ చేస్తే వరుసగా ఆరు ఫ్లాపులు. అప్పటివరకు ఉన్న కాస్తో కూస్తో మార్కెట్ కూడా పూర్తిగా పడిపోయింది. ఇక నాలుగేళ్ల క్రితం వచ్చిన 'చిత్రలహరి'తో మళ్లీ ట్రాక్ ఎక్కాడు. ఆ వెంటనే 'ప్రతి రోజు పండగే' కమర్షియల్‌గా తేజ్‌కు మంచి బ్రేక్ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత 'సోలో బ్రతుకే' సినిమాతో సో సో మార్కులు వేయించుకున్న తేజ్.. 'రిపబ్లిక్'తో గొప్ప ప్రశంసలు పొందాడు. కమర్షియల్‌గా ఈ సినిమా సేఫ్ కాలేకపోయినా.. తేజ్‌కు మాత్రం మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇక ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష అనే మిస్టరీ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. కార్తిక్ దండూ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కించిన ఈ సినిమా మరో 24గంటల్లో రిలీజ్ కానుంది.

## 'హంట్ ఫర్ పుష్ప' 100 మిలియన్స్



'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ను సంపాందించుకున్న కథానాయకుడు అల్లు అర్జున్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'పుష్ప-2 ది రూల్'. 'పుష్ప' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా దర్శకుడిగా అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు సుకుమార్ 'పుష్ప'కు సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. మైత్రీ మూవీమేకర్స్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ దశలో వుంది. కాగా ఇటీవల అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా విడుదల చేసిన హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ కాన్సెప్ట్ వీడియో 100 మిలియన్ పైగా వ్యూస్‌ను సాధించడంతో పాటు 3.3మిలియన్స్ లైక్స్‌తో అరుదైన రికార్డ్ సృష్టించింది. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.



## ట్రిబెకా ఫెస్టివల్‌లో 'ఆది పురుష్'

ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటిస్తున్న పౌరాణిక నేపథ్య చిత్రం 'ఆది పురుష్'. కృతి సనన్ సీత పాత్రను పోషిస్తున్నది. టీ సిరీస్, రెట్రో ఫైల్స్ పతాకాలపై భూషణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఓం రౌత్ దర్శకుడు. ఈ సినిమా జూన్ 16న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా న్యూయార్క్‌లో జరిగే ట్రిబెకా ఫిలిం ఫెస్టివల్‌లో వరల్డ్ ప్రీమియర్ కోసం ఎంపికైంది. జూన్ 13న ఈ చిత్రాన్ని అక్కడ ప్రదర్శించబోతున్నారని చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా దర్శకుడు ఓం రౌత్ మాట్లాడుతూ 'అంతర్జాతీయ చిత్రోత్సవాలైన ట్రిబెకా ఫెస్టివల్‌కు మా సినిమా ఎంపికవడం సంతోషంగా ఉంది. మన సంస్కృతిలో బలంగా ఇమిడిపోయిన ఒక కథను ప్రపంచ వేదికపై ప్రదర్శించబోతున్నాం. ఆ ప్రేక్షకుల స్పందన కోసం వేచి చూస్తున్నాం' అని అన్నారు. అత్యున్నత సాంకేతిక విలువలు, భారీ నిర్మాణ వ్యయంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 2డీతో పాటు త్రీడీ, ఐమాక్స్ వెర్షన్‌లో ఈ సినిమా విడుదలకు ముస్తాభవుతున్నది.

# చదువుకోవాలని చెప్పే అభిలాష

అమర్‌దీప్, అశ్విని రెడ్డి జంటగా నటిస్తున్న సినిమా 'అభిలాష'. ఈ సినిమాను శ్రీ హరిహర ధీర మూవీ మేకర్స్ పతాకంపై సీహెచ్. శిరీష నిర్మించారు. శివప్రసాద్ చలువాది దర్శకుడు. ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు శివప్రసాద్ మాట్లాడుతూ 'జీవితంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను చెప్పే చిత్రమిది. మనతో పాటు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగా ఉపయోగపడుతుందో ఈ కథలో చూపిస్తున్నాం. ఎలాంటి అసభ్యతకు తావు లేకుండా నవరసాల భావోద్వేగాలతో ఈ సినిమాను రూపొందించాం' అన్నారు. నిర్మాత సీహెచ్. శిరీష మాట్లాడుతూ'చదువు వద్దని చెప్పే ప్రతినాయకుడితో హీరో ఎలాంటి పోరాటం చేశాడు అనేది చిత్ర కథ. ప్రతి పాత్రకు తగిన నటీనటులు దొరికారు. త్వరలోనే మా చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. బాహుబలి ప్రభాకర్, సమ్మెట గాంధీ, అశోక్ కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : సౌమ్య శర్మ, సంగీతం : ఎం.ఎం.కుమార్.



PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com